నవతెలంగాణ

నిజామాబాద్-కామారెడ్డి

గురువారం నవంబర్ 07, 2024 www.navatelangana.com

అప్పులోళ్ల అవమానాలు తాళలేక కుటుంబం ఆత్మహత్య

- బాసర గోదావరిలో దూకిన తండ్రి, కూతురు గల్లంతు.. తల్లిని కాపాడిన స్థానికులు
- కూతురిపై అసభ్య పదజాలం వాడడంతో మనస్థాపం చెందినట్టు సమాచారం



తల్లితో మాట్లాడుతున్న పోలీసులు

వివరాలు మెయిన్‌లో..

నవతెలంగాణ-నవీపేట్

వ్యాపారం కోసం చేసిన అప్పు తీర్చాలని అప్పులోళ్ల వేధింపులు తారస్థాయికి చేరి కూతురిపై అసభ్య పదజాలం వాడడంతో మనస్థాపం చెందిన తల్లిదండ్రులు కూతురిని తీసుకొని బాసర గోదావరిలో మునిగి ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించగా తండ్రి, కూతురు నీటిలో గల్లంతవగా స్థానికులు తల్లిని కాపాడారు. ఈ ఘటన బాసర గోదావరి వంతెన వద్ద బుధవారం చోటుచేసుకుంది.

డీఈవోగా అశోక్ బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి (డిఇఓ)గా అశోక్ భాధ్యతలు బుధవారం స్వీకరించారు. అసీపాబాద్ నుంచి నిజామాబాద్ డిఇఓగా అశోక్ బదిలిపై రాగా డిఇఓ దుర్గా ప్రసాద్‌ను మాడల్స్ స్కూల్ డిప్యూటి డైరెక్టర్‌గా బదిలి చేసిన విషయం తెలిసిందే. నూతనంగా జిల్లా విద్యాశాఖాధికారిగా భాధ్యతలను స్వీకరించిన అశోక్‌ను జిల్లా విద్యాశాఖా కార్యాలయం అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు. డిఇఓ అశోక్ గతంలో నిజామాబాద్ డైట్ కళాశాలలో సీనియర్ లెక్చరర్‌గా పని చేశారు.



డీఈవోగా బాధ్యతలు చేపడుతున్న అశోక్

జీతాలు ఇవ్వకుంటే జీపీ కార్మికులు ఎలా బతకాలి.?

- మాట తప్పినందుకే పోరాటం
- మల్టీ పర్పస్ విధానం రద్దు చేయకుంటే సమ్మెకైనా సిద్ధమే
- గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో ఒక్క రోజు దీక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్/కామారెడ్డి

గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వకుంటే వారు ఎలా బతకాలని గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు ప్రశ్నించారు. జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పినందుకే తాము పోరాటం చేపట్టాల్సి వచ్చిందని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయకుంటే సమ్మెకైనా సిద్ధమని హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిజామాబాద్‌లోని ధర్నాచౌక్‌లో ఒక రోజు దీక్ష, ధర్నా చేపట్టగా.. కామారెడ్డిలోని కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

కంఠేశ్వర్ : నిజామాబాద్‌లో సీపీఐ(ఎం) కార్యదర్శి ఏ రమేష్ బాబు గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి జంగం గంగాధర్‌కు పూలమాలవేసి దీక్షను ప్రారంభించారు. దీక్షను ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి జంగం గంగాధర్ మాట్లాడారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామి అమలుచేయ లేదన్నారు. కార్మికులను పర్మినెంట్ చేస్తామని, కనీస వేతనం రూ 26 వేల రూపాయలు ఇస్తామని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేస్తాం అని అనేక హామీలు ఇవ్వడమే కాక, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో కూడా పెట్టారని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటై దాదాపు సంవత్సరం కావస్తున్నప్పటికి నేటి వరకు ఒక్క హామీ కూడా అమలు చేయలేదని అన్నారు. హామీల అమలుకోసం మంత్రి సీతక్క, కమీషనర్ అనితా రామచంద్రన్‌ను అనేక సార్లు కలిసి విన్నవించినా, ఏదో ఒక సమాధానం చెప్పి దాటవేస్తున్నారని అన్నారు. సమస్యలను పరిష్కారం చేయకపోగా, పని భారాన్ని మరింతగా పెంచుతున్నారని అన్నారు. ఆదివారాలు, పండుగ సెలవులు కూడా లేకుండా బానిస చాకిరీ చేయించుకుంటున్నారని అన్నారు. ఈ కాలం లో అనేక ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోయారని, ఒక్కరికీ కూడా ఒక్క రూపాయి నష్ట పరిహారం ఇవ్వలేదని అన్నారు. నెలల తరబడి వేతనాలను పెండింగ్ లో పెట్టారని అన్నారు. సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో ఆరోగ్య మిత్రాలు సమ్మె చేసి వేతనాలు పెంచుకున్నారని అన్నారు. వీరి స్ఫూర్తి తీసుకుని నేటి తరం పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నన్నే సాబ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు సాగర్ జిల్లా నాయకులు పద్మ రేఖ పోశెట్టి పసియోదిన్ లాలు గంగారం సాయిలు లక్ష్మి భూమయ్య అనిత సాయమ్మ పద్మారావు రాములు తదితరులు పాల్గొన్నారు.



నిజామాబాద్‌లో ధర్నాచౌక్‌లో దీక్షలో నినాదాలు చేస్తున్న జీపీ కార్మికులు, నాయకులు



కామారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నాలో నినాదాలు చేస్తున్న కార్మికులు, నాయకులు

పోరాటాలు ఉధృతం చేస్తాం

కామారెడ్డి : జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు ఉధృతం చేస్తామని గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు బాలనర్సు స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ సిబ్బందిని అందర్నీ పర్మినెంట్ చేయాలని జీవో నెంబర్ 51 ని సవరించాలని, కేటగిర్ల వారిగా వేతనాలను అమలు చేయాలని, 11వ పిఆర్సి ప్రకటించిన విధంగా జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించి కలెక్టరేట్ కార్యాలయం ఏఓ, డిపిఓకు మెమోరాండం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. కార్మికుల వేతనాల చెల్లింపులకు ప్రత్యేక గ్రాండ్ విడుదల చేయాలనీ, బకాయి వేతనాలను చెల్లింపులు జరుగుతున్న జాప్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల్లో పారిశుద్ధ్యం మంచినీటి సరఫరా నీటి సరఫరా, వీధిలైట్లు, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె పకృతి వనాలు, వైకుంఠధామాలు, ఇంటి పన్నులు, భూమి సిస్తులు, మార్కెట్ల నిర్వహణ, దుకాణల పన్నుల వసూలు, ఆఫీసు నిర్వహణ వంటి అనేక పనులలో వివిధ కేటాగిరి వారిగా పనులు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్నారన, కానీ వారికి కనీస వేతనాలు రాష్ట్రంలో అమలు కావడం లేదనీ తెలిపారు. ఇప్పటికైనా వెంటనే గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, వారికి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, పోరాటాలు ఉధృతం చేస్తామని అవసరమైతే నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు ఇచ్చిన ప్రకారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట గౌడ్ తో పాటు రాములు, రాజయ్య, మోహన్, కృష్ణ, స్వామి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

సర్వేపై అపోహలు పెట్టుకోవద్దు

- ఉమ్మడి కుటుంబంలో ఉన్న వారి ఇష్టం మేరకే నమోదు
- ఈ సర్వే అయిన తర్వాత మరో అవకాశం
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి/ధర్పల్లి

జిల్లాలో ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే పై ఎవరు కూడా అపోహలు పెట్టుకోవద్దని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం సర్వే పై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఒకేసారి సర్వే అయిపోతుందని ఎవరు ఆందోళన చెంద వద్దని రెండవసారి కూడా సమయం ఉంటుందన్నారు. ప్రస్తుతం కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల 90 వేల 462 కుటుంబాలు ఉన్నాయని అవి పెరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రతి కుటుంబం వివరాలు తప్పిపోకుండా చూడనున్నట్టు తెలిపారు. ఆ విధంగా ఎన్యుమరేటలకు అవగాహన కల్పించినట్టు తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు ఇతర బలహీన వర్గాల వ్యక్తులకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ రాజకీయ అవకాశాలను మెరుగు పరిచేందుకు అనుగు ణంగా ప్రణాళికలు రూపొందించడం, బీసీ, ఎస్సీ, ఎస్టీ , ఇతర పేద వర్గాలకు సమాన అవకాశం కల్పించడము కోసమే ఈ సర్వ యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. జిల్లావ్యాప్తంగా 2366 ఎన్యుమరేటర్‌లను నియమించామని, ఇందులో ఉపాధ్యాయులు 126, పంచాయతీ కార్యదర్శులు 401, అంగన్వాడీ టీచర్లు 166, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు 127, ఐకెపి, మెప్మా సిబ్బంది 144 మంది నీ, ఇతర శాఖల నుంచి 260 మందిని తీసుకున్నట్లు తెలిపారు. ప్రతి ఎన్యూమరేటర్‌కు గ్రామాలలో 150 కుటుంబాలు, పట్టణాలలో 125 కుటుం బాల సర్వే చేయనున్నట్టు తెలిపారు. 8 పేజీల షెడ్యూల్ ద్వారా కుటుంబం యొక్క సమాచారం సేకరిస్తారన్నారు. ఇందులో 56 ప్రధాన ప్రశ్నలు, 19 ఉప ప్రశ్నలు ఉన్నాయని, మొత్తం ప్రశ్నల సంఖ్య 75 ఉంటాయన్నారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి భూమి పాసుబుక్‌ను పెట్టుకోవడం అవసరమని వాటికి సంబంధించిన ఎలాంటి జిరాక్స్ కాపీలను రెండవ దశ ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండవ దశ సర్వే ఎన్యుమరేటర్లుకు ఇవ్వవలసిన అవసరం లేదన్నారు. ఈ సమావేశంలో అదనపు (లోకల్ బాడీస్) కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సిపిఓ రాజారామ్, పాల్గొన్నారు.

సర్వేకు సహకరించాలి : కలెక్టర్

ధర్పల్లి : ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కోరారు. సర్వే కోసం ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు వాస్తవ వివరాలతో కూడిన సమాచారాన్ని అందించాలని సూచించారు. దర్పల్లి మండలం సీతాయి పేట్ లో ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో ఇంటింటి సర్వే కోసం ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా మొత్తం 3245 ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఈ నెల 6, 7, 8, తేదీలలో మూడు రోజుల పాటు హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఈ నెల 9వ తేదీ నుండి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ ప్రారంభమవుతుందని వివరించారు.



సర్వేలో వివరాల నమోదుపై ఆరా తీస్తున్న కలెక్టర్

దొడ్డు, సన్న రకాలకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలు

- సీతాయిపేట్‌లో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-ధర్పల్లి

ధర్పల్లి మండలం సీతాయిపేట్‌లో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం పరిశీలించారు. రైతుల నుండి ధాన్యం సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించి, కేంద్రం నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, రైతుల సౌకర్యార్థం జిల్లా వ్యాప్తంగా 629 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈసారి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం సేకరణకై వేర్వేరుగా కేంద్రాలను అందుబాటులో ఉంచామని వివరించారు. కనీస మద్దతు ధరతో పాటు సన్న ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ అందజేయనున్నదని, ఈ మేరకు ఓపీఎంఎస్ తో పాటు ఆన్లైన్ లో లోకల్ యాప్ లో వివరాలు నమోదు చేయిస్తున్నామని తెలిపారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ మాలతీ, ఎంపిడిఓ బాలకృష్ణ, ఐకేపి సిబ్బంది, గ్రామ మాజీ సర్పంచ్ లోక్కిడి విజయ రాములు రైతులు ఉన్నారు.

ఆటో బోల్తా పడి విద్యార్థులకు గాయాలు

నవతెలంగాణ-ముప్కాల్

ఆటోబోల్తాపడిన ఘటనలో ఆరుగురు విద్యార్థులు గాయపడ్డారు. బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామానికి చెందిన ఆరుగురు విద్యార్థులు ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాల ముగిశాక విద్యార్థులు ఆటోలో స్వగ్రామానికి వెళ్తున్నారు. ఈ సమయంలో పాత జాతీయ రహదారి-7పై ఆటో డ్రైవర్ సైకిల్ ను తప్పించే సందర్భంలో ఆటో బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. ఆటోలో ప్రయాణిస్తున్న విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దాచారు. విద్యార్థులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్టు ఎస్ఐ రజనీకాంత్ తెలిపారు. ప్రమాదంలో పాఠశాల విద్యార్థులకు పెనుగండం తప్పడంతో గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరిపీల్చుకున్నారు..

జిల్లాస్థాయి బీచ్ వాలీబాల్ పోటీల్లో మగ్గిడి పాఠశాల బాలికలకు ప్రథమ స్థానం

నవతెలంగాణ-ఆర్మూర్

జిల్లాస్థాయి బీచ్ వాలీబాల్ పోటీల్లో మండలంలోని మగ్గిడి పాఠశాల బాలికలకు ప్రథమ స్థానం లో నిలిచినట్టు పాఠశాల పిడి మధు బుధవారం తెలిపారు. కలిగోట్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ 17 ఎస్జీఎఫ్ బాలబాలికల బీచ్ వాలీబాల్ పోటీల్లో మగ్గిడి పాఠశాలకు చెందిన బాలికలు మొదటి స్థానం కైవసం చేసుకుని రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయ్యారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను అభినందించారు.

సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

- పత్తి రైతులకు ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేపట్టాలి
- జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, బాన్సువాడ ఆర్డీఓ కిరణ్మాయి

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలో సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, బాన్సువాడ ఆర్డీవో కిరణ్మాయి సిసిఐ అధికారులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. పత్తి పంటకు మద్దతు ధర క్వింటాల్కు రూ.7521 చొప్పున కొనుగోలు కేంద్రాన్ని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం పత్తి పంట తేమ 8 శాతం నుంచి 12 శాతం వరకు ఉండాలని అధికారులు సూచించారు. ఎకరానికి 10 క్వింటాళ్ల చొప్పున మద్దతు ధర కేంద్రంలో రైతులు అమ్ముకోవచ్చని మండల వ్యవసాయ అధికారి రాజు తెలిపారు. సీసీఐ ఆధ్వర్యంలో మద్దతు ధర కొనుగోళ్ల అమ్మకానికి తీసుకువచ్చిన పత్తి రైతు పంట తేమశాతం అనుకూలంగా ఉండడంతో ఆ రైతుకు జిల్లా అదనపు కలెక్టర్, ఆర్డీఓ, మార్కెట్ కమిటీ అధికారులు ప్రత్యేకంగా సన్మానించారు. పత్తి కొనుగోళ్ళను మార్కెట్ కమిటీ పరిధిలోని ప్రైవేట్ గోవిందు ఇండస్ట్రీలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆదిలాబాద్ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ పూజ, మార్కెట్ మార్కెట్ పరిధిలో కొనుగోలు చేసే కాటన్ పర్చేస్ అధికారి ఓబుల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి రామ్నాథ్, మండల తహసీల్దార్ ఎండి ముజీబ్, మండల వ్యవసాయ అధికారి రాజు, మార్కెట్ పరిధిలోని ప్రైవేట్ పత్తి కొనుగోలు వ్యాపారులు కమిషన్ ఏజెంట్లు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. మార్కెటింగ్ శాఖ సూపర్‌వైజర్‌లు, రాంచందర్ సత్యం, మార్కెట్ సిబ్బంది, సిసిఐ సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.



పత్తికొనుగోలు ప్రారంభించి పత్తిని చూపుతున్న అధికారులు

అప్పుల వేధింపులు భరించలేక యువకుడి ఆత్మహత్య

- ఏఎస్ఐ ఆయన అల్లుడి వేధింపులతో ఆశోక్‌సాగర్‌లో దూకినట్టు కుటుంబీకుల ఆరోపణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

అప్పుల వేధింపులు భరించలేక ఓ యువకుడు అశోక్ సాగర్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆరవ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కుటుంబీకుల వివరాల ప్రకారం.. ఆటోనగర్‌కు చెందిన సయ్యద్ హబీబ్ అజర్ (32).. పులాంగ్‌కు చెందిన షేక్ అర్షద్ ఆలీ అనే యువకుడి నుంచి రియల్ ఎస్టేట్ లో పెట్టుబడుల కోసం అజర్ అప్పుగా డబ్బులు తీసుకున్నాడు. తర్వాత వ్యాపారంలో నష్టం రావడంతో తీసుకున్న డబ్బులకు గాను వడ్డీలు, చక్రవడ్డీలు ఇవ్వాలని అర్షద్ ఆలీ వేధించసాగాడు. అర్షద్ ఆలీ మామ పోలీసు శాఖలో ఏఎస్సై కావడంతో పలుమార్లు అజర్‌ను పోలీస్ స్టేషన్‌కు రప్పించి బలవంతంగా డబ్బులు వసూల్‌కు ప్రయత్నం చేశారు. వేధింపులు భరించలేక రెండు నెలల క్రితం అజర్ పురుగుల మందు సైతం సేవించాడు. అయినప్పటికి వేధింపులు తగ్గకపోవడంతో తన వద్ద ఉన్న లక్ష రూపాయలతో పాటు తన సోదరి బంగారు నగలను తాకట్టుపెట్టి మరో రెండు లక్షలు మొత్తంగా రూ.3 లక్షలు చెల్లించారు. అయితే అప్పు తీసుకున్న సమయానికి చెల్లించే సమయానికి వ్యత్యాసం ఉందని, అధిక వడ్డీ కావాలని అజర్ ను మామా అల్లుళ్ళు వేదించినట్లు తెలిసింది. ఇటీవల వారి వేదింపులు భరించలేక రెండు రోజుల క్రితం కూడా రూ.20 వేలు చెల్లించినట్లు తెలిసింది. అజర్ కు గడువు ఇచ్చి డబ్బులు కట్టాలని లేకపోతే నువ్వు సచ్చిన పర్వాలేదు పైసలు మాత్రం వసూల్ చేస్తామని బెదిరించడంతో ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తుచేపట్టినట్టు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



మద్యం అమ్మినా, సేవించినా లక్ష జరిమానా

- బొమ్మన్ దేవ్ పల్లిలో మద్య నిషేధం

నవతెలంగాణ-నసురుల్లాబాద్

మద్యాన్ని నిషేధించి తమ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలపాలని తపన పడుతున్న ఆ గ్రామస్థులంతా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎవరైనా తమ గ్రామంలో మద్యం విక్రహించినా, మద్యం తాగిన రూ లక్ష జరిమానా చెల్లించాల్సి ఉంటుందంటూ అందరూ కలిసి ఏకగ్రీవ తీర్మానం చేశారు. నసురుల్లాబాద్ మండలం బొమ్మన్ దేవ్ పల్లి గ్రామంలో బుధవారం ఉదయం మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు గ్రామ మహా సభ నిర్వహించారు. ఈ సభలో గ్రామాల్లో మద్యం నిషేదం నిర్ణయించుకున్నారు. గ్రామంలో ఎవరైనా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం ఇస్తే వారికి గ్రామసంఘం తరపున ప్రోత్సాహ బహుమతిగా రూ.20 వేలు ఇవ్వనున్నట్టు ప్రకటించారు.

బస్సు కోసం విద్యార్థుల రాస్తారోకో



తమతల్లిదండ్రులతో కలిసి రోడ్డుపై బైటాయించిన విద్యార్థులు

నవతెలంగాణ-లింగంపేట్

సకాలంలో బస్సులు రావట్లేదని, దీంతో స్కూల్‌కు సమయానికి హాజరు కాకపోవడంతో తరగతులు మిస్ అవుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులు సకాలంలో పంపాలని డిమాండ్ చేస్తూ మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన విద్యార్థులు బుధవారం రాస్తారోకో చేపట్టారు. ాంధీనగర్ గ్రామం చెందిన విద్యార్థులు రోజువారిగా ఉన్నత చదువుల కోసం ఎల్లపాడు ఉన్నత పాఠశాలకు వెళ్లాల్సి ఉంది. సకాలంలో బస్సులు రాకపోవడంతో విద్యార్థులు పాఠశాలకు ఆలస్యంగా వెళుతున్నామని గంటన్నర పాటు ఉపాధ్యాయులు బోధించే పాటలకు దూరమవుతున్నామన్నారు. గతంలో పలుసార్లు ఆర్టీసీ అధికారులకు సకాలంలో బస్సులు నడిపించాలని విన్నపించిన పట్టించుకున్న పాపాన పోలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్టీసీ అధికారుల తీరుపై మండిపడ్డారు. ఎల్లారెడ్డి-కామారెడ్డి ప్రధాన రహదారిపై అరగంట పాటు రాస్తారోకో నిర్వహించి విరమించారు.

గాంధారి మండల కేంద్రంలో సీసీఐ పత్తి కొనుగోలు ప్రారంభించాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతీరం డిమాండ్

నవతెలంగాణ-గాంధారి

గాంధారి ప్రాంతంలో సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఇండియా) సబ్ సెంటర్లు తెరిచి ఇక్కడే పత్తి కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతీరాం నాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇక్కడి వారు పత్తి అమ్మాలంటే దళారులే దిక్కు అవుతున్నారే తప్ప ప్రభుత్వానికి అమ్మే పరిస్థితులు లేవని అన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రం మద్నూర్‌లో ఉండడం వల్ల అక్కడ మహారాష్ట్ర రైతులకు ఉపయోగపడుతుంది కానీ కామారెడ్డి జిల్లా రైతులకు ఎటువంటి ఉపయోగ పడటం లేదని అన్నారు. రైతులు నేరుగా మద్నూర్ తరలించాలంటే చాలా దూరం కనుక రాను పోను చార్జీలకే డబ్బులు వెచ్చించాల్సివస్తుందని, దీంతో ఇక్కడ దళారులను ఆశ్రయించాల్సి వస్తుందని తెలిపారు. పత్తి రైతులకన్నా దళారులే ఎక్కువ లాభార్జన చెందుతున్నారని, పత్తి రైతులు చాలా నష్టపోవాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. తాడ్వాయి, సదాశివనగర్ మండలాల మధ్యలో గాంధారి ఉందని, ఇక్కడ సబ్ సెంటర్ ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తే చిన్న సన్నకారు పత్తి రైతులు నేరుగా లాభం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున ప్రభుత్వం వెంటనే ప్రభుత్వాధికారులు చొరవ చూపి గాంధారి మండల కేంద్రంలో సిసిఐ ద్వారా కొలుగోలు చేయాలని రైతు సంఘం కోరుతున్నది. లేనిచో పత్తి రైతులను ఏకం చేసి పోరాటాన్ని కొనసాగిస్తామని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతి రామ్ నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ రైతులు పాల్గొన్నారు.

పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణా టీకాలు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని మదన్ పల్లి, ఒడ్యాట్ పల్లి గ్రామాలో పశు వైద్య, పశు సంవార్ధక శాఖ అధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను పశు వైద్యాధికారులు డా. కిరణ్ దేశ్ పాండే, ఉమామ సహెర్ అధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. సంధ్బంగా వారు మాట్లాడుతూ ప్రతిరైతు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టోకాలు వేయ్యించాలని, ఈ వ్యాధి వల్ల పాల ఉత్పత్తి తగ్గుతుందని, అతిజ్వరం కలిలో పుండ్లు, నోటి పండ్లు ఎక్కువగా ఉంటాయని తద్వారా పునర్పుత్ప సామర్థ్యం తగ్గుతుందని తెలిపారు. కార్యక్రమంలో విఎల్ఓ వినిత, జేవీఓ కల్యాణి, విఏ పాశా గంగధర్, ఓఎస్ పుష్ప, హెచ్ఏ మహేశ్వరి, గోపాలమిత్ర సుధీర్, రైతులు పాల్గొన్నారు.

అమరుల బాటలో.. ప్రజాస్వామి విప్లవానికి పోరాడుదాం

- **ప్రజాపంథా పిలుపు**

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అమరుల త్యాగాన్ని ఎత్తి పడదామని, నూతన ప్రజాస్వామిక విప్లవానికై పోరాడుదామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) జిల్లా కార్యవర్గ సభ్యులు సాయాగౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం డిచ్‌పల్లి మండలంలో అమరవీరుల సంస్కరణ సభ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ వారి త్యాగాన్ని, పోరాటాన్ని, సిద్ధాంతాన్ని ఎత్తి పట్టుకొని, స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో ఎందరో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని కోనియడారు. వారి అడుగుజాడల్లో నడిచినప్పుడు వారికి నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ మండల కార్యదర్శి మురళి, పార్టీ నాయకులు కిషన్, వాసరి మోహన్, రాజేందర్, రాందాస్, మోహన్, రజిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న సూర్య ఆరోగ్య సంస్థ ముఖ కార్యనిర్వహణ అధికారులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

సూర్య హెల్త్ ఆర్గనైజషన్ వారి ఆధ్వర్యంలో, (బుధవారం) ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నిజామాబాద్, విద్యార్థులకు డాక్టర్ చతుర నిష్కల్, (నిష్కల్ న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్)నిజామాబాద్, డాక్టర్ రవితేజ ఇన్నమూరి (జిల్లా మానసిక వైద్య నిపుణులు) సర్వైకల్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, స్ట్రెస్ మేనేజ్మెంట్ విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూర్య ఆరోగ్య సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థినులకు రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ గురించి అవగాహన ఉన్నట్లయితే వాటిని ప్రాథమిక దశలోనే అరికట్టొచ్చని అన్నారు. ఈ సమాచారాన్ని వారి కుటుంబాలలో స్నేహితులతో పంచుకొని తగిన జాగ్రత్తలు తీసుకుంటారని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. అలాగే విద్యార్థుల్లో ఉండే భయాందోళనలు తొలగించి మంచి ఉత్తీర్ణత సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలనే సదుద్దేశంతో మానసిక వైద్య నిపుణుల ద్వారా వీరికి అవగాహన కల్పించినట్టు చెప్పారు. అదేవిధంగా విద్యార్థులకు పరీక్షల సమయంలో ఒత్తిడిని జయించడం కోపాన్ని అధిగమించడం మానసికంగా ఎలా దృఢంగా ఉండాలి అనే విషయాలపట్ల అవగాహన కల్పించారు, డాక్టర్ చతుర నిష్కల్ , డాక్టర్ రవితేజ ఇన్నమూరి, మానసిక వైద్య నిపుణులు పాల్గొని 500 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ గంధం బుద్ధి రాజు, కళాశాల సిబ్బంది, సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రం ప్రారంభించిన్న సింగిల్ విండో చైర్మన్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామంలో స్థానిక సింగిల్ విండో గోదాం వద్ద కమ్మర్‌పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ రేగుంట దేవేందర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రకానికి రూ.2320, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2300 మద్దతు ధర లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి తక్కురి దేవేందర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు బద్దం రమేష్ రెడ్డి, ఆ వారి సత్యం, సుంకరి విజయ్ కుమార్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి రమేష్, విండో కార్యదర్శి శంకర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

40 శాతం మెస్ చార్జీల పెంపుపై హర్షం



హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-రెంజల్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలకు 40 శాతం మెస్ చార్జీలను పెంచడంపై రెంజల్ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల బాలికలు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. పది సంవత్సరాలుగా కొనసాగుతున్న మెస్ చార్జీలను ఏకంగా 40 శాతం పెంచడం హర్షనీయమని వారు పేర్కొన్నారు. రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ ఆర్పియా నాజాం మాట్లాడుతూ.. బాలికలకు పౌష్టిక ఆహారాన్ని అందజేయాలన్న తలంపుతో ప్రభుత్వం ఏకంగా 40 శాతం పెంచడంతో బాలికలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ విషయమై బాలికల తల్లిదండ్రులకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ పాఠశాలలోని బాలికలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తమ సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఆమె బాలికల తల్లిదండ్రులకు సూచించారు. తమ పాఠశాలలో సరిపడా సిబ్బంది ఉన్నారని, బాలికలకు ఎలాంటి సమస్యలు రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వే సిబ్బందికి అవగాహన

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గ్రామంలో కుటుంబ సర్వేపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఎన్ని కుటుంబాలు ఉంటే అన్ని స్టిక్కర్లను అతికించాలని సిబ్బందికి సూచించారు. నేటి నుంచి మూడు రోజులు ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర కుటుంబ సర్వే జరిపి, ఒకే ఇంట్లో ఎన్ని కుటుంబాలు ఉన్నాయో అన్ని స్టిక్కర్లగా అంటించాలని సూచించారు. కార్యక్రమంలో కారోబార్ సాజిద్, అంగన్వాడి టీచర్లు గంగజమున, బాల హంస, వివో ఏ గంగాధర్, నజమా సుల్తానా, రాము, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి

- **అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) కోటేశ్వరరావు**
- **పోలీస్ హెడ్ క్వార్టర్లో ఉచిత మెడికల్ క్యాంప్**

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సింధూశర్మ, ఐపియస్ ఆదేశాల మేరకు నిజామాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్‌లో ఉచిత మెడికల్ క్యాంపును మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ డిసిపి అడ్మిన్ కోటేశ్వరరావు, అదనపు డీసీపీ లా అండ్ ఆర్డర్ బసవ రెడ్డి, అదనపు డీసీపీ ఏఆర్ శంకర్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) కోటేశ్వరరావు మాట్లాడుతూ.. సిబ్బంది ఎల్లప్పుడు విధుల నిర్వహణలో ఉండటం వల్ల తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, సిబ్బంది కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని, వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని అన్నారు. మనం తీసుకునే అన్నిరకాల ఆహార పదార్థాల్లో కల్తీ చాలా ఉందని, కొన్ని వ్యాదులకు గతంలో వైద్యం అందుబాటులో ఉండేది కాదని, ప్రస్తుతం ఎంతో అత్యాదునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రత్యేకంగా ఇసిజి, 2 డిఈకో, బిపి, కంటి కరీక్ష, రాండమ్ బ్లడ్ షుగర్, సిబిపి (కంప్లీట్ బ్లడ్ పిక్చర్) దంత పరీక్షల ద్వారా వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి ఇతర వైద్య పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు.



హెల్త్‌క్యాంప్‌లో పాల్గొన్న పోలీసు సిబ్బంది, కుటుంబీకులు

దాదాపు 370 మంది సిబ్బంది పరీక్షలు సద్వినియోగ చేసుకున్నారు. కార్యాక్రమంలో నిజామాబాద్, బోధన్, స్పెషల్ బ్రాంచ్ ఎ.సి.పిలు, రాజా వెంకట్ రెడ్డి, పి. శ్రీనివాసులు, ఎస్. శ్రీనివాస్ రావ్, రిజర్వు ఇన్‌స్పెక్టర్స్ తిరుపతి (ఎమ్.టి.ఓ), శ్రీనివాస్ (వెల్ఫేర్) పోలీస్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డా? సరళ, దేవాగౌడ్ పోలీస్ స్టాఫ్ మరియు డాక్టర్లు సందీప్ రావ్ (కార్డియాలజిస్ట్)), ప్రశాంత్ (పర్మనాలజిస్టు, దత్తు రాజు (జనరల్ మెడిసిన్), కౌశిక్ (జనరల్ సర్జన్), రామకోటేశ్వర రావ్ (ఆర్థోపెడిక్) సుష్మ నాగసూరి (గైన కలజిస్టు), అజయ్ కుమార్ (కిడ్ని) సాంబశివరావ్ (డెంటల్)వెంకట్ (పిడియాట్రిక్), వెంకటేశ్ (కంటి వైద్యులు) సిబ్బంది, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకీల్ పాషా పాల్గొన్నారు.

- **అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) వెల్లడి**

కంఠేశ్వర్: నిజామా బాద్ పోలీస్ కమిషనరేటు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సైబర్ జాగృత దివస్ బుధవారం నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్ ను చైతన్యం చేయడం కోసం అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) పి. కోటేశ్వర రావు పర్యవేక్షణలో సైబర్ క్రైమ్ ఏసిపి వై.వి. రావు ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) కోటేశ్వరరావు మాట్లాడుతూ.. సాంకేతిక వినియోగం ఎక్కువ కావడం వల్ల సైబర్ నేరాల సంఖ్య అదే స్థాయిలో పెరిగి పోయిందని అన్నారు. సైబర్ నేరాలకు చెక్ పెట్టడం, సీనియర్ సిటిజన్‌కు సమర్థవంతంగా సేవలందించడం లక్ష్యంగా పని చేస్తున్నట్టు తెలిపారు. సాంకేతిక పద్దతులకు తగ్గట్టుగా దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ క్రైమ్ యూనిట్ల అవశ్యకత చాలా ఉన్నదని అన్నారు. ఇందు కోసమే పోలీస్ శాఖ ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించి 1930 ద్వారా కూడా సైబర్ క్రైమ్ రిపోర్ట్ చేయవచ్చని తెలిపారు. ప్రధానంగా బాధితులు డబ్బులు పోయిన వెంటనే ఫిర్యాదు చేయడానికి ముందుకు రావాలని అన్నారు. మోసపూరిత లావాదేవీలు జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే వాటిని తక్షణం నిలిపి వేసి సంబంధిత వారి ఖాతాను ఫ్రీజ్ చేసే విధంగా చూడవచ్చని తెలిపారు. సైబర్ నేరాల కేసుల్లో పూర్తి స్థాయి ఆధారాలను సేకరించి నేరస్తులను గుర్తించడం జరుగుతుందని అన్నారు. వారికి శిక్ష పడేలా చేయడం తద్వారా భాధితులకు న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్‌కు డిజిటల్ అరెస్టు స్కామ్స్, ఇన్వెస్టుమెంటు (స్టాక్) ఫ్రాడ్స్, ఇంపర్సొనేషన్ (వేషాధారణ) ఫ్రాడ్స్ మొదలగు వాటి పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రజలకు అవగాహణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ పోలీసులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆహ్వానితులకు అవగాహన కల్పించారు. కార్యాక్రమంలో సైబర్ క్రైమ్ ఎసిపి వై. వెంకటేశ్వర రావు, నిజామాబాద్ ఎసిపి రాజా వెంకట్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీశైలం, నిజామాబాద్ సీనియర్ సిటిజన్ ఫారం అధ్యక్షులు, సీనియర్ సిటిజన్స్ పోలీస్ కార్యాలయం సిబ్బంది. సైబర్ క్రైమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

- **అదనపు కలెక్టర్ ఎస్. కిరణ్ కుమార్**

నవతెలంగాణ-మాక్లూర్

ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేసేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా అదనపు కలెక్టర్ ఎస్. కిరణ్ కుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకర సంఘం పరిధిలోని మాక్లూర్, మాదాపూర్, కల్లెడ కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. అనంతరం స్థానిక రైతులతో మాట్లాడి ఎంత కొనుగోలు చేశారు? తేమ శాతం విషయాలు తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రం



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

సిబ్బందికి తగు సూచనలు చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేయాలని సిబ్బందికి సూచించారు. ధాన్యానికి సంబంధించిన డబ్బులు రైతులకు త్వరగా అందేలా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ.. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తేమ శాతాన్ని పరిశీలించి తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంట వెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ఇందులో డీసీఓ యన్. శ్రీనివాస్ రావు, క్లస్టర్ ఆఫీసర్ స్వప్న, తహసిల్దార్ శేఖర్, మాక్లూర్ పీఏసిఎస్ చైర్మన్ బురోల్ల అశోక్, ఏఎంసి డైరెక్టర్ వెంకటేశ్వర రావు, సొసైటీ కార్యదర్శి ప్రవీణ్, మాక్లూర్ కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ విజయ్, నవీన్, శ్రీకాంత్, తరుణ్, రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి

- **కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలి**
- **తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టీయుసిఐ)**

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని, కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టీయుసిఐ) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో 13 కార్పొరేషన్లలో 128 మున్సిపాలిటీలలో సుమారు 60 వేల మంది కార్మికులు శానిటేషన్, ఇతర పనులు చేస్తున్నారన్నారు. వారికి పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు నెలకు 21వేలు, ఇతర అలవేన్సులు 05 వేలు కలిపి చెల్లిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ జీహెచ్ఎంసీలో నెలకు 19వేలు ఇస్తూ, రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలలో కేవలం 15,600 మాత్రమే చెల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మున్సిపల్ కార్మికుల వేతనం రూ. 26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికుల దగ్గర వసూళ్లకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. కార్మికులపై అధికారుల వేధింపులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ ఉద్యోగులకు ఇస్తున్న యూనిఫామ్, బట్టలు చెప్పులు, నూనెలు, రక్షణ పరికరాలు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు కూడా అందివాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికు లను రెగ్యులర్ చేయాలని, ఎస్.ఎం.ఆర్ కార్మికులకు పేస్కేల్ అమలు చేయాలని, ఇందిరమ్మ, రాజీవ్ గృహకల్ప ఇళ్ల కేటాయింపులో మున్సిపల్ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కే. శివకు మార్, నాగరాజు, శంకరయ్య, కిరణ్, గంగాధర్, శాంతి కుమార్, సైదులు, లక్ష్మి, రజిని, రవికుమార్, నరేష్ నవీన్, వెంకటి లక్ష్మీ సుశీల మమత, రమేష్, ప్రశాంత్, లక్ష్మి, భరత్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న టీయుసిఐ నాయకులు

అందరి సహకారంతో ముందుకు సాగుతా

- **ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొడాలి కిశోర్ కుమార్**

నవతెలంగాణ-బోధన్

ప్రైవేట్ పాఠశాలల విద్యాసంస్థల యాజమాన్యాల సహకారంతో తాను ప్రైవేటు విద్యా సంస్థల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ముందుకు సాగుతానని ప్రైవేటు పాఠశాలల జిల్లా అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన బోధన్ ఇందూర్ హైస్కూల్ కరస్పాండెంట్ కొడాలి కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని ఇందూర్ బి.ఎడ్ కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోనే బోధన్ విద్యాసంస్థలకు మంచి పేరు ఉందని, ఆ పేరును చిరకాలం నిలబెట్టడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. జిల్లా చరిత్రలో తొలిసారిగా బోధన్‌కు ప్రైవేటు విద్యాసంస్థల జిల్లా అధ్యక్ష పదవి దక్కడం అది అందరి సహకారంతో జరిగిందని దానికి తాను కృతజ్ఞుడనని అన్నారు.ఈ నెల 8న నిజామాబాద్‌లో సర్వసభ్య సమావేశం అనంతరం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో బోధన్ పట్టణ ప్రైవేటు పాఠశాలల కళాశాలల యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శి మిద్దెల రాజు, ముఖ్య సవహాదారులు శ్రీనివాసరావు, దిగంబర్, సత్యనారాయణ, సురేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు కొడాలి కిశోర్ కుమార్

కొడాలి కిశోర్ కుమార్‌కు ఘన సన్మానం

ప్రైవేటు విద్యాసంస్థల జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొడాలి కిశోర్ కుమార్‌ను బుధవారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోధన్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈవో



తనిఖీ నిర్వహిస్తున్న ఎంఈవో

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలం పెగడపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలను బుధవారం బోధన్ మండల ఎంఈఓ నాగయ్య ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఫండమెంటల్ లిటరేసి న్యూమరసిలో భాగంగా విద్యార్థుల సామర్థ్యాలను, ఉపాధ్యాయుల తరగతి బోధనను పరిశీలించారు.అనంతరం ఆన్ లైన్ లో నమోదు చేశారు.

ఇద్దరికీ జీవిత ఖైదు

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో నివసించిన దేవల్ల సంజీవ్, చెంచుల రజిత అనే నిందితులకు ఓ కేసులో భాగంగా బుధవారం బోధన్ కోర్టులో న్యాయమూర్తి టి. శ్రీనివాస్ జీవిత ఖైదీ విధించారు. దాంతోపాటు మూడు వేల రూపాయల జరిమాన సైతం విధించారు.

ప్రమాదవశాత్తు కాల్వలో పడి ఒకరి మృతి

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన వెంకటరెడ్డి (37) అనే వ్యక్తి బుధవారం పెగడపల్లి సమీపంలోని డి-46 కెనాల్ లో కాలకృత్యాలు తీసుకోవడానికి వెళ్లి బోర్లపడి మృతి చెందినట్లు బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి తెలిపారు. మృతుని భార్య కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

సమగ్ర సర్వే ఆన్లైన్ నమోదు కోసం స్థల పరిశీలన

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని 17 గ్రామ పంచాయతీల పరిధిలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడానికి అనువైన స్థలాన్ని అధికారులు బుధవారం పరిశీలించారు. మండలంలోని ఆదర్శ పాఠశాల, కస్తూరా గాంధీ బాలికల పాఠశాల, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను వారు పరిశీలించారు. సిబ్బంది సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయడానికి సరైన స్థలాన్ని ఎంపిక చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఇన్చార్జి ఎంపీడీవో హెచ్ శ్రీనివాస్, ఎంపీ ఓ రఫీ అహ్మద్, ఆర్ఐ రవికుమార్ తదితరులు ఉన్నారు.

డీవీకే విగ్రహావిష్కరణ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఏర్గట్ల

నవంబర్ 9 న ఆర్మూర్‌లో జరిగే డీవీకే విగ్రహావిష్కరణ సభను విజయవంతం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి జి.కిషన్, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెక్క పిలుపునిచ్చారు. మండలంలోని ఏర్గట్ల, తొర్తి, తాళ్ళ రాంపూర్, బట్టాపూర్ గ్రామాల్లో బుధవారం విగ్రహావిష్కరణ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత విప్లవోద్యమ యోధుడు, ఆదర్శ కమ్యూనిస్ట్ డీవీకే విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు కోనసముందర్ విద్యార్థిని



విద్యార్థిని అభినందిస్తున్న గ్రామస్తులు, పాఠశాల బృందం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోనసముందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని జి.శ్రీజ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బి.మధుపాల్ తెలిపారు. ఈనెల 5న తిరుమనపల్లిలో జరిగిన రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ ఎంపిక పోటీల్లో శ్రీజ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈనెల 8,9,10 తేదీలలో నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలలో పాల్గొంటుందని పాఠశాల ఫీజికల్ డైరెక్టర్ బి.రమేష్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీజను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. మధుపాల్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కంతి సాయన్న, రాజ గంగారం, అమ్మ ఆదర్శ పాఠశాల సభ్యులు నస్రిన్ బేగం, గ్రామపంచాయతీ సెక్రటరీ నవీన్ గౌడ్, ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభను ప్రదర్శించి పాఠశాలకు, గ్రామానికి,

నూతన రేషన్ షాప్ ప్రారంభం

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండలంలోని నందివాడ, ఎర్రపాడు, కనకల్ గ్రామాల్లో మంజూరైన రేషన్ షాపులను బుధవారం తహసీల్దార్ రహీముద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెలా లబ్దిదారులకు బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీలర్‌లు గౌరిశెట్టి రాజు శ్యామ్ సుందర్ పులగం సాయి రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


రేషన్ షాపును ప్రారంభిస్తున్న తహసీల్దార్

పేదింటి ఇద్దరు ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తె మట్టెల అందజేత

నవతెలంగాణ-కామారెడ్డి



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ పరంజ్యోతి కల్కిభగవతి భగవాన్ ఆలయంలో పేదంటి ఇద్దరు ఆడపిల్లల పెళ్లిల కోసం ఉప్పల శ్రీనివాస్ గుప్త పుస్తె, మట్టెలను గుర్రాల సుజాత స్వామిల కుమార్తె కళ్యాణికి, లింగంపల్లి పుష్ప శివకుమార్‌ల కుమార్తె శివానికి ఆలయ దాసాజీ ప్రణయజీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు భాస్కర్ గుప్త పాల్గొన్నారు.


జుక్కల్: ఇంటింటి సర్వేను నిర్వహిస్తున్న అధికారులు


పెద్దకొడప్‌గల్‌లో...


భిక్కనూర్‌లో...


లింగంపేట్‌లో...

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా వ్యాప్తంగా సర్వే ప్రారంభం
- ఇంటింటికీ స్టిక్కర్లు అంటివేత
- పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-విలేకరులబృందం

జుక్కల్ : మండలంలోని 30 గ్రామ పంచాయతీ గ్రామాలలో సోషల్ ఎకనమిక్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని లొంగన్ జీపీలో ఎంపీడీవో సర్వేను నిర్వహిస్తున్న అధికారుల పని తీరును పరిశీలించి, పలు సూచనలు చేసారు. మహమ్మదాబాద్ గ్రామంలో ఎంపీవో సర్వేను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో తిరిగి సర్వేను అధికారులతో కలిసి నిర్వహించారు. కార్యక్రమంలో లొంగన్ సెక్రెటరి అనురాధా, మహమ్మదాబాద్ సెక్రెటరి జీవన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద : మండల కేంద్రంలో ఎన్యూమరేటర్లు నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎండిఓ గోపాలకృష్ణ పరిశీలించారు. ప్రజలు సామాజిక, ఆర్థిక, విద్యా ,ఉపాధి, రాజకీయ, కుల, 75 వివరాలను వివరించాల్సి ఉంటుందని మండలంలో 106 బ్లాక్ లకు గాను 106 ఎన్యూమరేటర్లను నియమించినట్లు తెలిపారు. వీరిపై పది మంది సూపర్వైజర్‌లను నియమించినట్లు తెలిపారు. మండలంలో 14,449 హౌస్ హెూల్డ్ కుటుంబాలు ఉండగా ఒక్క బ్లాకులో 150 కుటుంబాలను సర్వే చేయాల్సి ఉంటుందన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రభుత్వ ఉపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్తలు గ్రామ కార్యదర్శులు ఐకెపి సిబ్బంది పాల్గొంటున్నారని ఎండిఓ తెలిపారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ అంగన్వాడీ కార్యకర్త శాంత సిబ్బంది ఉన్నారు.

పెద్దకొడప్‌గల్ : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో కుటుంబ సమగ్ర సర్వే బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీడీఓ బెగంపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. సర్వేలో ప్రభుత్వ ఉపాధ్యాయులు గ్రామ పంచాయతీకార్యదర్శిల ఆధ్వర్యంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్నామని మండల వ్యాప్తంగా 52 మంది ఆధ్వర్యంలో కుటుంబాల సమగ్ర సమాచారాన్ని సేకరిస్తున్నామని కుటుంబ యజమానులు తోపాటు కుటుంబ సభ్యులందరూ ఈ సర్వేలో పాల్గొనాలని ఎంపీడీవో సూచించారు. మండల వ్యాప్తంగా 5919 నివాస గృహాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీ కాంత్ మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజకీయ, ఆర్థిక, సామాజిక, కుల గణన సర్వేను మండలంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని 18 గ్రామాలలో తొలి రోజు ఏమ్యూనెటర్లు స్టిక్కర్ల అంటివేత కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్వే ప్రక్రియను నియమించిన సూపర్వైజర్లు పరిశీలించారు. మరో రెండు రోజులపాటు స్టిక్కర్ల అంటివేత ప్రక్రియ కొనసాగుతుందని, 9వ తేదీ నుండి సర్వే ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిం చిన సామాజిక, ఆర్థిక కుల గణన సర్వేను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఎమ్మార్వో శివప్రసాద్ అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో కొనసాగుతున్న సామాజిక ఆర్థిక సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో భాగంగా మరో రెండు రోజులపాటు ఇంటింటికి స్టిక్కర్లు అంటించాలని, ఈనెల 9వ తేదీ నుండి సర్వేను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు తలెత్తుతే సంబంధిత సూపర్వైజర్ లను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రోజా, గ్రామపంచాయతీ కార్యదర్శి దయాకర్ రెడ్డి, సర్వే సిబ్బంది ఉన్నారు.

లింగంపేట్ : లింగంపేట్ మండలంలో ఆయా గ్రామాలలో బుధవారం కులగణన సర్వే చేపట్టినట్టు ఎంపీడీవో నరేష్ తెలిపారు. 41 గ్రామ పంచాయతీల పరిధిలో కులగణన జరుగుతుందని అన్నారు. ఒక్క బ్లాకులో 170 కుటుంబాలు ఉంటాయని కుటుంబాల పూర్తి వివరాలను 73 అంశాలకు సర్వేలు పొందపరచాలన్నారు. మండలంలోని లింగంపల్లి ఎల్లారం ముస్తాపూర్ సురాయపల్లి పోతయ్య పల్లి పోల్కంపేట్ పోతాయపల్లి గ్రామాలలో ఎంపీడీవో ఎంపీవో పర్యవేక్షించారు.

సదాశివనగర్

మండల ప్రత్యేక అధికారి శ్రీ చందర్ నాయక్ బుధవారం మల్లుపేట గ్రామంలో సామాజిక ఆర్థిక సర్వే జరుగు తీరును ప్రాథమిక పాఠశాల అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. సర్వేను తప్పులు లేకుండా చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్ కుమార్ ఎంపీఓ సురేందర్ రెడ్డి, ఈసీ మధు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

ఉరేసుకొని ఆత్మహత్య

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని బొంపల్లి గ్రామానికి చెందిన రుస్తుం రామారావు(58) మద్యానికి బానిసై ఇంటిలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్టు పోలీసు తెలిపారు. మద్యానికి బానిసై భార్య కుమారుని తిట్టడంతో భార్య ఇంటి నుండి వజపల్లి గ్రామానికి పోయినట్టు తెలిపారు. మంగళవారం రాత్రి మద్యం బాగా సేవించి మతిస్థిమితం లేకుండా పోయి దూలానికి ఉరి వేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-భిక్కనూర్


మృతి చెందిన మల్లయ్య

మండలంలోని అంతంపల్లి గ్రామ శివారులో బుధవారం రాత్రి 44వ జాతీయ రహదారి పక్కన రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన మల్లయ్య(60) అక్కడకక్కడే మృతి చెందాడు. మల్లయ్య సైకిల్ పై గ్రామానికి వెళుతుండగా ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తి సైకిల్ ను ఢీకొనడంతో మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు.

వృద్ధుడి అదృశ్యంపై కేసు నమోదు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి


అదృశ్యమైన హైమద్

వృద్ధుడు కనిపించడం లేదని బాధితుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు బుధవారం ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని రిక్షా కాలానికి చెందిన షేక్ హైదర్ హుస్సేన్ అలియాస్ హైమద్ (65) ఈనెల 2 తారీఖున బహిర్భూమికి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి ఇంటి నుండి వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి రాలేదు. చుట్టుపక్కల వెతికగా ఆచూకీ లభించకపోవడంతో అతని భార్య అఫ్జల్ బి ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మండలంలోని తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన పెద్ద బోయిన సాయిలు తల్లి శాంతవ్వ ఇటీవల మృతి చెందడంతో విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా వారి కుటుంబానికి పరామర్శించారు. అనంతరం మండలంలోని అన్నాసాగర్ గ్రామానికి చెందిన వడ్ల దర్శన్, కొనొగోళ్ల రవి, కొనొగోళ్ల రాములు ఇటీవల కాలంలో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ప్రగడ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా నిచ్చారు. ఎమ్మెల్యే సూచనలో బాధిత కుటుంబాలను పరామర్శించామని, ఎమ్మెల్యే అండగా ఉంటారని భరోసా కల్పించినట్లు తెలిపారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగారెడ్డి, సైదా గౌడ్, సంజీవులు, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, అజమాబాద్ గ్రామ కమిటీ అధ్యక్షులు కమ్మరి పండరి, తదితరులు ఉన్నారు.

ఇంటింటికి తాగునీరు అందించాలి

- మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగంపేట్


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తాగునీరు అందించాలని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. బుధవారం ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని మిషన్ భగీరథ గ్రామీణ నీటి సరఫరా ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం 8 మండలాల పరిధిలోని సుమారు 200 గ్రామాలలో తాగునీటి అవసరాలకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో బొర్లు వేయ డం తో పాటు మోటార్లు కూడా బిగించినట్లు తెలిపారు. కొన్ని గ్రామాలలో నిధులు మంజూరు కాకపోవడంతో మోటార్లు బిగించలేదన్నారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా మారుమూల గిరిజన తండాలోని మొదలుకొని మండల కేంద్రంలో సైతం తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో 200 గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూసే బాధ్యత మిషన్ భగీరథ గ్రామీణ నీటిపారుదల శాఖ ఆర్డబ్ల్యూఎస్ అధికారులే బాధ్యత వహించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ గ్రామీణ తాగునీటి సరఫరా అధికారులు పాల్గొన్నారు.


బ్యాంక్ సేవలను వివరిస్తున్న బ్రాంచ్ మేనేజర్

బ్యాంకు సేవలపై అవగాహన

నవతెలంగాణ-నిజాంసాగర్

మహ్మద్‌నగర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థులకు బ్యాంకు సేవలపై అవగాహన కల్పించేందుకు పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం యూనియన్ బ్యాంకుకు పిల్లల సందర్శన కోసం తీసుకెళ్లినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రాజ్ తెలిపారు. ఆధునిక యుగంలో పిల్లలలో నైపుణ్యం పెంచడానికి బ్యాంకుకు తీసుకెళ్లి బ్యాంకులో అకౌంట్‌ను ఎలా ఓపెన్ చేయాలో బ్యాంకుకు వెళ్లాక ముందుగా ఎవరిని అప్రోచ్ కావాలి అనే అంశంపై ప్రాక్టికల్‌గా విద్యార్థులకు తెలియజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ అభినవ సాగర్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో సాందీపని డిగ్రీ కాలేజీ విద్యార్థుల ప్రతిభ


మెమోంటోలు అందుకున్న డిగ్రి విద్యార్థులు

నవతెలంగాణ-కామారెడ్డి

డిచ్‌పల్లిలోని తెలంగాణ యూనివర్సిటీలో వన్ డే మాథ్స్, స్టాటిస్టిక్స్ అవార్నెస్ ప్రోగ్రాంలో భాగంగా నిర్వ హించిన క్విజ్(మాథ్స్, స్టాట "స్టిక్స్) పోటీల్లో భాగంగా సాందీపని డిగ్రీ కళాశాల విద్యార్థులు ఏం. భానురేఖ, ఉరే రమ్య, డి. కీర్తన , కే. రచన, డి. సరోజా పాల్గొన్నారు. వీరికి తెలంగాణా యూనివర్సిటీ వైస్ ఛాన్సు లర్ ప్రొఫెసర్ టి. యాదగిరి రావు, రిజిస్టర్ ప్రొఫెసర్ ఎం. యాదగిరి మె మోంటోలు (కాన్సోలేషన్ విన్నర్) అందజేసినట్టు సాందీపని కళాశాల అధ్యాప కులు రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ హెచ్ఓడి అఫ్ స్టాటిస్టిక్స్ డాక్టర్ కె. సంపత్‌కుమార్, అకాడమిక్ కన్సల్టెంట్ (అధ్యాపకు లు) పురుషోత్తం, రాజేశ్వర్, నర్సింలు, సందీప్, సాందీపని డిగ్రీ కళాశాల అధ్యా పకులు, వివిధ కళాశాలలా అధ్యపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగులను గుర్తించడం పట్ల హర్షం

నవతెలంగాణ-కామారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం కుల గణనలో దివ్యాంగులను గుర్తించినందుకు హర్ష వ్యక్తం చేస్తున్నమని విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం కామారెడ్డి మున్సిపల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల గణన సర్వేలో దివ్యాంగుల కోసం 13వ క్రమసంఖ్యలో దివ్యాంగులను చేర్చేటకు ప్రభుత్వం గుర్తించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. దివ్యాంగులందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. దీనివల్ల దివ్యాంగుల జనాభా లెక్కలు ప్రభుత్వం గుర్తించి మన రాజకీయ రిజర్వేషన్లు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఇదే స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గాడి నర్సింలు, నిలీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్‌శాఖ ఆధ్వర్యంలో సదస్సు


మాట్లాడుతున్న పోసు అధికారి

నవతెలంగాణ-కామారెడ్డి

సైబర్ జాగృత దివాస్ సందర్భంగా బుధవారం సైబర్ క్రైమ్ డిఎస్పి, స్టాఫ్ సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రైటైర్డ్ ఎంప్లాయిస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నకిలీ పోలీసు కాల్స్, మ్యూల్ ఖాతాలు, కంబోడియా దేశంలో మానవ అక్రమ రవాణా, ఏపీకే ఫైళ్లు, బ్యాంకుల నుంచి నకిలీ కాల్స్, డిజిటల్ అరెస్టుల కుంభకోణాలు , ఇన్వెస్ట్మెంట్స్ (స్టాక్) మోసాలు, డైల్ 1930 ప్రాముఖ్యత తదితర వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమం లో సైబర్ డిఎస్పి శ్రావణ కుమార్ , కానిస్టేబుల్ ప్రవీణ్, రిటైర్డ్ ఎంప్లాయిస్ తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మార్వో

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎమ్మార్వో శివప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ వరి ధాన్యపు కొనుగోలను వేగవంతం చేయా లని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సిద్ధరాములు, సొసైటీ సీఈఓ రమేష్, సిబ్బంది ఉన్నారు.

కృష్ణమాచార్యులుకు డాక్టరేట్ ప్రదానం

- కులాలకతీతంగా సంస్కృత వేద విద్యను బోధించడంలో

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా కేంద్రానికి చెందిన శీర్లవంచ కృష్ణమాచార్యులు కులాల కతీతంగా పిల్లలకు సంస్కృత వేద విద్యను బోధిస్తున్నందుకు గాను గ్లోబల్ హుమెన్ రైట్స్ ట్రస్ట్ డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కేంద్రంలోని నివాసంలో మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో శ్రీ రామకృష్ణ వేదిక వైదిక ధర్మ పీఠం, వైదిక స్మార్త అగమన వేద సంస్కృత పాఠశాలను స్థాపించి అందులో కులాలకతీతంగా ప్రతి కులానికి చెందిన పిల్లలు సంస్కృత వేద విద్యను నేర్చుకోవాలనుకునే వారికి వేద విద్యను బోధిస్తూ సేవలు అందిస్తున్నందు. ప్రతి ఒక్కరూ సంస్కృతం, వేదాన్ని నేర్చుకునేందుకు అర్హులేనని అన్నారు. పిల్లల తల్లిదండ్రుల ఆజ్ఞానుసారం పిల్లలు సంస్కృతం, వేదాన్ని అభ్యసించాలనుకుంటున్నారో వారికి ఉచితంగా సంస్కృత, వేద విద్యను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

విద్యార్థులకు 20 చిన్న కుర్చీల అందజేత

నవతెలంగాణ-పిట్లం


ఉపాధ్యాయురాలు అందజేసిన కుర్చీలో కూర్చున్న పిల్లలు

మండలంలోని అన్నారం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తించి ఇటీవల ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బదిలీ అయిన నేపథ్యంలో చిన్నారులకు 20 కుర్చీలను అందజేసినట్లు లావణ్య బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను విధులు నిర్వర్తించిన పాఠశాలలో పిల్లల జ్ఞాపకాల కోసం ఒకటవ తరగతి విద్యనభ్యసిస్తున్న పిల్లలు కూర్చోవడానికి పాఠశాలకు విరాళముగా 20 స్మాల్ కుర్చీలు అందజేసినట్లు ఆమె తెలిపారు. అనంతరం పాఠశాల సిబ్బంది, విద్యార్థులు లావణ్య ఉపాధ్యాయురాలికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రమేష్ , శ్రీధర్ , బాలాజీ , గంగామణి , రజిని, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి చెరువులో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-భిక్కనూర్


మృతి చెందిన సిద్ధరాములు

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన సిద్ధరాములు (66) అనే వ్యక్తి చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు. మృతుడి భార్య బాలమణి తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 4 వ తేదీ సోమవారం చేపల వేటకు వెళ్లిన సిద్ధరాములు తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల వెతికారు. కాగా చెరువులో జాలరులతో కలిసి గాలించిన ప్రయోజనం కలుగలేదు. బుధవారం ఉదయం చెరువులో మృతదేహం లభించడంతో పంచనామా నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శ్మశాన వాటిక దారి పరిశీలన


మాట్లాడుతున్న తహసీల్దార్

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆత్మకూరు గ్రామంలో బీసి కులస్తులకు సంబంధించి శ్మశాన వాటికకు వెళ్లడానికి దారిని గురువారం తహసీల్దార్ శ్రీనివాస్‌రావు మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన బీసీ కులస్తులు స్మశాన వాటికకు వెళ్లడానికి దారి లేకపోవడంతో దారి ఏర్పాటు చేయడానికి స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు వారు తెలిపారు. త్వరితగతిలో దారిని ఏర్పాటు చేస్తామని వారు పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
4
గురువారం | నవంబర్ 07, 2024 | www.navatelangana.com

మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ

నవతెలంగాణ-ఏర్గట్ల

మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్గట్ల, తాళ్ళ రాంపూర్, గుమ్మిర్యాల్, తడపాకల్, బట్టాపూర్, తొర్తి గ్రామాలకు చెందిన మత్స్యకార సహకార సంఘాలకు బుధవారం జిల్లా మత్స్యశాఖ ఏడీ ఆంజనేయులు స్వామి చేపపిల్లలను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన 4 లక్షల 77 వేల 660 ఉచిత చేప పిల్లలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీలత, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ శివ చరణ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



చేపపిల్లలు పంపిణీ చేసిన మత్స్యశాఖ ఏడీ

డిఈఓకు టిఆర్‌టిఎఫ్ సన్మానం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

జిల్లా విద్యాశాఖ అధికారిగా అశోక్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ పక్షాన శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల సంపూర్ణ వికాసానికి ఉపాధ్యాయులు అందరూ తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బట్టు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రుద్రంగి ప్రవీణ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వర్ణ సమత, జిల్లా ఉపాధ్యక్షులు టేకుర్ల సాయిలు, జిల్లా కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు.



కందకుర్తి ఎత్తిపోతల నీటి విడుదల

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి ఎత్తిపోతల పథకం ఫస్ట్ స్టేజీలో స్థానిక రైతులు ప్రారంభించారు. ఆరుతడి పంటలకు నీటి అవసరం గుర్తించిన రైతులు స్వయంగా కాలువలను మరమ్మత్తు చేసుకుని ఎత్తిపోతల పథకం ద్వారా శనగ, పొగాకు పంటలకు సాగునీటిని అందించాలన్న ఉద్దేశంతో వారు ముందుకు వచ్చారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా ఐదు పంపులు ఉన్నప్పటికీ ఒక పంపును మరమ్మత్తులు జరిపించి సాగునీటిని విడుదల చేసుకున్నట్లు వారు పేర్కొన్నారు. సాగునీటి అవసరాన్ని గుర్తించిన రైతులు ముందుకు వచ్చి దానిని ప్రారంభించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక రైతులు అన్సార్ బేగ్, పూరా?న్, సాజిద బేగ్, జుబేర్ బేగ్, మోయిన్ బేగ్ ఉన్నారు.



ఎత్తిపోతలనుండి విడుదలవుతున్న నీరు

'ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం'

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

భూమి కోసం భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం, కార్మిక వర్గ హక్కుల కోసం, సామ్యవాద స్థాపన లక్ష్యంతో పోరాడి అసువులు బాసిన అమర వీరులకు సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో విప్లవ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ... వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటంలో, గోదావరి లోయ పోరాటంలో పీడిత ప్రజల విముక్తి కోసం ఎంతోమంది పోరాట యోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో ప్రజలను వర్గ పోరాటాల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రజా ఉద్యమాల మీద, ప్రజాస్వామిక హక్కుల మీద రాజ్యం దాడి చేస్తున్నదన్నారు. ప్రభుత్వాల నియంతృత్వ, ఫాసిస్టు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి, పోరాటాల వైపు పయనింప చేయాలన్నారు. అదే అమరవీరులకు నిజమైన నివాళి అవుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కే.రాజేశ్వర్, కిరణ్, గంగాధర్, లక్ష్మి, శివకుమార్, నాగరాజు, శంకరయ్య, నవీన్, సుశీల, గోవర్ధన్, ఆనంద్, ప్రవీణ్, ప్రశాంత్, శారద తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్ ఏజెంట్ మోసంతో గుండెపోటుతో వ్యక్తి మృతి

మృతదేహంతో నిరసన



వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు.. మృతుడు (ఫైల్)

నవతెలంగాణ-ఆర్మూర్

గల్ఫ్ ఏజెంట్ మోసం చేయడంతో ఓ వ్యక్తి గుండెపోటుతో మృతి చెందిన సంఘటన బుధవారం పట్టణంలో తీవ్ర కలవరం రేపింది. పట్టణంలో నివసించే రాజేష్ లాల్ (55) ఆయన కుమారుడు సృజన్ యూరప్ దేశానికి పంపించేందుకు పట్టణంలో ఉండే ఒక గల్ఫ్ ఏజెంటును ఆశ్రయించాడు. ఏజెంటును యూరప్ పంపకుండా కజకిస్తా న్ పంపడంతో ఆయన కుమారుడు ఇండియాకు తిరిగివచ్చాడు. దీంతో ఏజెంట్ చేసిన మోసంతో తిరిగి డబ్బులు ఇవ్వాలని బుధవారం రాజేష్ లాల్ అడుగగా స్పందించకపోవడంతో మనస్థాపానికి గురై గుండెపోటుతో ఒక ఆసుపత్రిలో మృతి చెందాడు. దీంతో మృతుని కుటుంబ సభ్యులు, సన్నిహితులు గల్ఫ్ ఏజెంట్ ఇంటి వద్ద మృతదేహంతో ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి పరిశీలించి వివరాలు సేకరించారు. చనిపోయిన రాజేష్ లాల్ గతంలో ఓ టీవీ ఛానల్‌లో రిపోర్టర్‌గా పనిచేయగా, ఆయన స్వగ్రామం జక్రాన్ పల్లి మండలంలోని తొర్లికొండలో అంత్యక్రియలు నిర్వహించారు.

భయంతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మోపాల్



మండలంలోని ముదక్‌పల్లికి చెందిన పాల చిన్నయ్య(63) మంగళవారం రాత్రి రెండు గంటల సమయంలో కులాస్పూర్ చెరువులో దొంగతనంగా చేపలు పట్టేందుకు వెళ్లాడు. అక్కడ కాపలాదారులు గుర్తించి పట్టుకునే ప్రయత్నం చేయగా ఆయన పారిపోయి ముదక్‌పల్లి వచ్చాడు. బుధవారం ఉదయం ఏడు గంటలకు కులాస్‌పూర్ సొసైటీ సభ్యులు పాల చిన్నయ్య ఇంటికి వెళ్లి వారి కులస్తులతో జరిగిన సంఘటన గురించి తెలిపారు. వారు వెళ్లిపోయిన తర్వాత పాల చిన్నయ్య తనపై కులాస్పూర్ సొసైటీ వారు ఏదైనా చర్య తీసుకుంటారని భయపడి అదే గ్రామంలోని అడవి ప్రాంతంలో చింత చెట్టుకు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుమారుడు సురేష్ ఫిర్యాదు మేరకు ఎస్సై యాదగిరి గౌడ్ పంచనామ నిర్వహించి దర్యాప్తు ప్రారంభించారు.

ముగ్గురు పిల్లలతో తల్లి అదృశ్యం

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రానికి చెందిన షేక్ షమా (24) తన ముగ్గురు పిల్లలతో కలిసి అదృశ్యమైనట్లు బోధన్ రూరల్ ఎస్సై మచ్చుందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆమె భర్త షేక్ షారుఖ్ కూలి పనికి వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చి చూడగా ఆయన భార్య షమా ముగ్గురు పిల్లలు కనిపించలేదు. తహరియా (8), సోనా సాధిక్(5), రెండున్నర సంవత్సరాల వయస్సు న్న రిజ్వాన్ కనబడ కుండా పోయారని ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.





శాస్త్ర సాంకేతికతకు సాంఖ్యాక శాస్త్రమే మూలాధారం

వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

స్టాటిస్టిక్స్ నూతన ఆవిష్కరణలో కీలక పాత్ర పోషిస్తూ సమాజంలో అన్ని శాస్త్రాలను ప్రభావితం చేస్తుందని, గణాంక శాస్త్ర భావనలు ప్రధానంగా శాస్త్ర సాంకేతిక మరియు ప్రసార రంగాన్ని బలోపేతం చేసి సమాజ పురోభివృద్ధికి దారి చూపాయని తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.యాదగిరి రావు అన్నారు. బుధవారం తెలంగాణ యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టాటిస్టిక్స్ మరియు తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ (టీజీసిఓఎస్‌టి), సంయుక్తంగా తెలంగాణ యూనివర్సిటీలో ఒక్కరోజు అవగాహన సదస్సు అప్లైడ్ స్టాటిస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సెమినార్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు పాల్గొని మాట్లాడుతూ స్టాటిస్టిక్స్ అనుకరణ, ప్రాముఖ్యతను గురించి వివరించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి మాట్లాడుతూ పరిశోధనలు సాంఖ్యాక శాస్త్రం ఆవశ్యకతను తెలిపారు. టిజిసిఓఎస్‌టి తెలంగాణ వర్సిటీ కో- ఆర్డినేటర్ డాక్టర్ వాసం చంద్రశేఖర్ మాట్లాడుతూ సాంఖ్యక శాస్త్రంతో వివిధ శాస్త్రాల అనువర్తన ను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్త అప్లైడ్ స్టాటిస్టిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ కె సంపత్ కుమార్ ఈ కార్యక్రమం విశిష్టతను వివరించారు. ఈ సెమినార్లో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొని పలు రకాల పోటీలను నిర్వహించారు. పోస్టర్ ప్రజెంటేషన్లో, క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు తెలంగాణ వర్సిటీ వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ, సైన్స్ డీన్, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్ ఆరతి, సాంఖ్యక శాస్త్ర గొప్పతనాన్ని విద్యార్థులు తెలుసుకోవాలని తెలిపారు. గణిత శాస్త్ర కాంటాక్ట్ అధ్యాపకులు డాక్టర్ పురుషోత్తం, రాజేశ్వర్, నర్సింలు, సందీప్ వివిధ కళాశాలల అధ్యాపకులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దేశ సమగ్రతకు కృషి చేయాలి

వర్సిటీ వైస్ ఛాన్సలర్ టి.యాదగిరి రావు

హర్యానా రాష్ట్రంలోని రివరి జిల్లా మీరార్యారులో నిర్వహించిన జాతీయ సమగ్రత శిబిరాన్ని విజయవంతంగా ముగించుకొని వచ్చిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. యాదగిరి రావు బుధవారం అభినందించారు. 16 రాష్ట్రాల నుంచి 200 మంది వాలంటీర్లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్సిటీ, అనుబంధ కళాశాల విద్యార్థులు నాలుగు పథకాలు సాధించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల వివిధ ప్రాంతాల్లోని మనుషుల మధ్య అనుబంధాలు, ఆప్యాయతలు పెరుగుతాయని జీవన విధానం మారుతుందని, కులం, మతం సంబంధాలు లేకుండా భారత వసుధైక కుటుంబంగా ఫరిడవిల్లుతుందని పేర్కొన్నారు. సంగీతం, పాటలు, ముత్యాలు, డ్రామా వంటి కార్యక్రమాలు ప్రజల ఆలోచన విధానాన్ని మారుస్తున్నాయని వైస్ ఛాన్సలర్ పేర్కొన్నారు. అనంతరం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. యాదగిరి వాలింటీర్లను అభినందించారు. రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాల్లో భాగంగా వాలంటీర్లు ప్రదర్శించిన బోనాలు, బతుకమ్మ పండుగలు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయని ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ శిబిరంలో అనిల్, శ్రావణ్ (టియూ) శ్రీ హర్షిని, రాజేశ్వరి,హిరమణి (జి జి సి) పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వీసీ ప్రొఫెసర్ యాదగిరి రావు,



పతకాలు సాధించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

ఎంఎల్ఎస్ పాయింట్ నిర్వాహకులపై ఫిర్యాదు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని పౌర సరఫరాలశాఖ ఎంఎల్ఎస్ పాయింట్ సిబ్బంది వ్యవహార శైలిలో బోధన్ రేషన్ డీలర్లు బుధవారం సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగ రేషన్ డీలర్లు మాట్లాడుతూ ఎంఎల్ఎస్ పాయింట్ నిర్వాహకుల వ్యవహారం తమను నష్టాలకు గురి చేస్తుందని రేషన్ డీలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ షాపులకు సరఫరా చేసే బియ్యం తక్కువగా సరఫరా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో తాము వినియోగదారులకు సమాధానం చెప్పలేక పోతున్నామని వాపోయారు. ప్రధాన గోదాముల నుంచి వచ్చిన బియ్యం తూకం వెయ్యకుండా నేరుగా రేషన్ దుకాణాలకు పంపించడం ద్వారా ఎంఎల్ఎస్ పాయింట్ సిబ్బంది స్టేజ్ వన్ లారీ కాంట్రాక్టర్లు అవక తవకలకు పాల్పడు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేజ్-2కు సరఫరా చేసే లారీలకు సంబంధించిన సొమ్ము, హమాలీ కూలీలను సైతం సిబ్బంది మిగుల్చుకుంటున్నారని అన్నారు. తమకు తూకం వేయకుండానే ధాన్యం సరఫరా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బోధన్ ఎం ఎల్ ఎస్ పాయింట్ పరిధిలోని రేషన్ డీలర్ల సమస్యను సిబ్బంది పట్టించు కోవడం లేదని అన్నారు. ఎం ఎల్ ఎస్ పాయింట్ వద్ద ఆందోళన అనంతరం డీలర్లు సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు వినతి పత్రం అందజేశారు. తూకం వేసి బియ్యం రేషన్ షాపులకు అందించాలని వినతి పత్రంలో జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షులు నగేష్ కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం నాయకులు భీష్మ, శ్రీనివాస్, సుదర్శన్, ప్రతాప్ గుప్త తదితరులు పాల్గొన్నారు.



సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రేషన్ డీలర్లు

జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు అభ్యాస విద్యార్థిని

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అభ్యాస స్కూల్‌కు చెందిన విద్యార్థిని జాతీయ స్థాయి స్విమ్మింగ్ ఈవెంట్స్‌లో పాల్గొంటున్నట్టు అభ్యాస పాఠశాల కరస్పాండెంట్ చెన్నా అన్నపూర్ణ తెలిపారు. ఈనెల 2న ఈవెంట్స్ స్విమ్మింగ్‌లో 68వ ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలు హైదరాబాద్‌లోని బోరంపేట జైనాకాడమిలో నిర్వహించారని అన్నారు. అందులో జూనైర్ అనుమోల్ అనే విద్యార్థి 200 మీటర్ల బటర్‌ఫ్లైలో వెండి పథకం, 400 మీటర్ల ఐఎంలో కాంస్యం పథకం, 50 మీటర్ల బటర్‌ఫ్లైలో గెలుపొందారు. ఈనెల 24 నుండి 30 వరకు జాతీయ స్థాయి పోటీలు గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో పాల్గొంటున్నారని అన్నారు. అభ్యాస పాఠశాల కరస్పాండెంట్ చెన్నా అన్నపూర్ణ, ఇంచార్జి మాధవి, పిఇటి ఆకుల నాగరాజు, ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రశంసించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థినిని అభినందిస్తున్న యాజమాన్యం, ఉపాధ్యాయులు

ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించండి : డిఐఇఓ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ విద్యార్థుల వార్షిక పరీక్షల ఫీజు చెల్లించాలని ఇంటర్ బోర్డు ప్రకటించిందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థులు ఈ నెల 26 వరకు పరీక్షల ఫీజులు చెల్లించవచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు పరీక్షల విభాగం నిర్ణయం మేరకు ఆయా గ్రూపుల విద్యార్థుల పరీక్ష ఫీజులను ఆన్లైన్లో నిక్షిప్తం చేసినట్టు తెలిపారు. ఫీజులను ఆయా కళాశాలల్లో ప్రిన్సిపాల్ ద్వారా చెల్లించవచ్చని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల, కేజీబీవీ, ఇతర అన్ని రకాల రెసిడెన్షియల్ విద్యార్థులు ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజులను ఈ నెల 26 లోపల ఎలాంటి అపరాధ రుసుం లేకుండా చెల్లించవచ్చని తెలిపారు. వంద రూపాయల అపరాధ రుసుము మొదలుకోనీ, 2 వేల రూపాయల అపరాధ రుసుంతో డిసెంబర్ 27 వరకు చెల్లించవచ్చని తెలిపారు. విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం వార్షిక పరీక్షకు ఒకేషనల్ విద్యార్థులకు 750, ఆర్ట్స్ కోర్సులకు 520 రూపాయలు, సైన్స్ విద్యార్థులకు 750 రూపాయలు చొప్పున ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. మొదటి సంవత్సరంలో ఫెయిల్ అయిన సప్లిమెంటరీ విద్యార్థులు అదనంగా మరో 520 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. మొదటి సంవత్సరం ప్రాక్టికల్ ఫెయిల్ అయిన వారు మరో 250 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు.

రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు భీంగల్ విద్యార్థులు ఎంపిక



నవతెలంగాణ-భీంగల్‌రూరల్

ఎస్‌జిఎఫ్ అండర్-14 ఇయర్స్ గర్ల్స్ హ్యాండ్‌బాల్ జిల్లాస్థాయి పోటీలు జిల్లా పరిషత్ హై స్కూల్ కల్లెడలో నిర్వహించారు. ఇందులో మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఎన్నుకున్నారు. నిజామాబాద్ జిల్లా జట్టులో జిల్లా పరిషత్ హైస్కూల్ భీంగల్ మండల కేంద్రానికి చెందిన ఎం.వేదశ్రీ ఎంపికైందని తెలిపారు. 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు సిద్దిపేట్ జిల్లాలోని హుస్నాబాద్ మినీ స్టేడియంలో జరగబోయే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ టోర్నమెంట్లో వేదశ్రీ పాల్గొంటుందని ఫిజికల్ డైరెక్టర్ సదమస్తుల రమణ తెలిపారు. ఎంపికైన క్రీడాకారిణిని ప్రధానోపాధ్యాయులు భీమ్గల్ మండల ఎంఈఓ స్వామి శాలువాతో సన్మానించి అభినందించారు. జీవితంలో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది లింబాద్రి, జాన్ విల్సన్, రఘువాస్, వినోద్ కుమార్, వినోద్ సాగర్, శివకుమార్, రాజ్ కుమార్, రాములు, ఇమాన్యుల్, మురళి, గట్టు ఈశ్వర్, తిరుపతి గౌడ్, సంపూర్ణ, రాధిక రాణి, అనురాధ, గంగమణి, శరణ్య పాల్గొన్నారు.

చేప పిల్లలు పంపిణీ

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలో బుధవారం మత్స్యకారులకు తహసీల్దార్ గంగాసాగర్ చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేప పిల్లలు పెంచి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మత్స్యకారులకు సూచించారు. మండలంలో మూడు లక్షల 18 వేల చేప పిల్లలు పంపిణీ చేసినట్టు డిఎఫ్ఓ శ్రీపతి తెలిపారు. ఈ చేపలను తొమ్మిది గ్రామాలకు పంపించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఓ సాజిత్ హుస్సేన్ ఎఫ్ఎం నరేష్ మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ అండర్-14 ఆర్మూర్ జోన్ జట్టు ఎంపిక



ఎంపికైన ఆర్మూర్ జోన్ జట్టు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ వాలీబాల్ అండర్-14 ఆర్మూర్ రూరల్ జోన్ బాల బాలికల ఎంపికను నిర్వహించినట్లు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కె.సాయిలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈనెల 8న డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ క్రీడామైదానం నిజామాబాదులో జరిగే జిల్లా పోటీలకు ఇక్కడ ఎంపికైన క్రీడాకారులను పంపనున్నట్లు తెలిపారు. జిల్లా పోటీల్లో ఆర్మూర్ జోన్ బాల బాలికల జట్టును ప్రథమ స్థానంలో నిలపాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్, మండల సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ బి పవన్ కుమార్, ఆర్మూర్, జక్రాన్ పల్లి మండలాల ఫిజికల్ డైరెక్టర్లు శ్రీనివాస్, యాదగిరి, మధు, మురళి, భూపతి, సీనియర్ క్రీడాకారులు వినోద్, లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కలిగోట్‌లో బీచ్ బేస్‌బాల్ పోటీలు



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలిగోట్ హైస్కూల్లో నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల అండర్ 17 బీచ్ వాలీబాల్ పోటీలు బుధవారం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల నుండి బాలుర విభాగంలో 18 జట్లు అలాగే బాలికల విభాగంలో 12 జట్లు పాల్గొన్నాయి. బాలికల విభాగంలో మగ్గిడి పాఠశాల విద్యార్థినులు ప్రథమ స్థానంలో నిలవగా, కలిగోట్ పాఠశాల విద్యార్థినులు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. బాలుర విభాగం నుండి పోచంపాడ్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలువగా, ధర్మారం మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. పోటీల్లో గెలిచిన క్రీడాకారులను కలిగోట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తమాచారి అభినందిస్తూ మెడల్స్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ పాల్గొనడం వల్ల జీవితంలో చక్కగా స్థిరపడవచ్చునని వారు తెలిపారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు తమ వంతు సహకారం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జె.సువర్ణ, గ్రామ విడిసి సభ్యులు, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-నిజాంసాగర్/సదాశివనగర్

మహ్మద్ నగర్ మండలంలోని గాలిపూర్, ముగ్ధంపూర్, గిర్ని తాండ గ్రామాలలో బుధవారం మహ్మద్ నగర్ తాహసిల్దార్ సవైసింగ్ వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులందరూ కూడా ఓపికతో సీరియల్ ప్రకారం వరిని విక్రయించాలని ఆయన అన్నారు. వరి ధాన్యంలో తేమ శాతం 17 కన్నా మించి ఉండకూడదని ఆయన రైతులకు సూచించారు. ఆయన వెంట ముగ్ధంపూర్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి రేణుక, రైతులు తదితరులు పాల్గొన్నారు.



సదాశివనగర్ : కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

సదాశివనగర్ : మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరికొనుగోలు కేంద్రాన్ని బుధవారం తహసీల్దార్ గంగాసాగర్ తనిఖీ చేశారు. వరి కొనుగోలు కేంద్రం ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వరి కొనుగోలు చేసేటప్పుడు వడ్లను మంచిగా చూసుకొని కొనుగోలు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్ పోటీలకు ఆలూరు విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-ఆర్మూర్



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల నిజామాబాద్, కామారెడ్డి అండర్-14 బాయ్స్, గర్ల్స్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్ ఆలూరు మండలంలోని కల్లడి గ్రామంలో నిర్వహించారు. ఈ హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌లో ఆలూరు పాఠశాల నుంచి బాయ్స్, గర్ల్స్ టీంలు పాల్గొని మంచి ప్రతిభ కనరిబరిచారు. ఎనిమిదవ తరగతికి చెందిన మిత్రేష్, అనిత రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌కు ఎంపికయ్యారని ప్రాదానోపాధ్యాయులు ఎం.నరేందర్ తెలిపారు. వీరు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ కు ఎంపిక కావడం పట్ల పిడి రాజేష్, విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 8నుంచి 10 వరకు సిద్దిపేటలో జరిగే రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంటారని పిడి తెలిపారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-బాల్కొండ



అగ్రో ఫార్మర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎఫ్పిఓ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బోదేపల్లి గ్రామంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎఫ్పిఓ చైర్మన్ నాగులపల్లి రాజేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగులపల్లి రాజేశ్వర్ మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన ధాన్యాన్ని ఎఫ్‌పిఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి అమ్ముకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ మండల అధికారిని లావణ్య, ఎఫ్‌పిఓ డైరెక్టర్లు తోట చిన్నయ్య, ఆరేపల్లి నర్సయ్య, సీఈవో ప్రమీల, సిబ్బంది పాల్గొన్నారు.

ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వొద్దు

• సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, తహసిల్దార్ ఆంజనేయులు సందర్శించి పరిశీలించారు. నాగాపూర్, చౌట్ పల్లి, హాస కొత్తూర్ గ్రామంలో కొనసాగుతున్న సర్వేను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లకు పలు సూచనలు చేశారు. ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వద్దన్నారు. కుటుంబ యజమాని తెలిపిన మేరకు పూర్తి సమాచారంతో సర్వేలో ఆ కుటుంబ వివరాలను పొందుపరచాలన్నారు. ఒక కుటుంబ సర్వే పూర్తయిన వెంటనే ఆ ఇంటి గోడ పైన స్టిక్కర్ అతికించాలని సూచించారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి సహకరించి స్పష్టంగా తమ కుటుంబ వివరాలను అందజేయాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆంధ్రయ్య, ఐకెపి ఎపిఎం కుంట గంగాధర్, ఈజీఎస్ ఏపీవో విద్యానంద్, పంచాయతీ కార్యదర్శులు సంధ్య, గంగా జమున, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : మండలంలోని సాటాపూర్ గ్రామంలో కొనసాగుతున్న కుటుంబాల గుర్తింపు సర్వేను తహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఇన్చార్జ్ ఎంపీడీవో హెచ్ శ్రీనివాస్, ఎంపీఓ రఫీ అహ్మద్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ, ముని నాయక్, ఆర్ ఐ రవికుమార్ పరిశీలించారు. ఒకే కుటుంబంలో రెండు, మూడు, కుటుంబాలు ఉన్నట్లయితే మూడు స్టిక్కర్లను అతికించాలని వారు సిబ్బందికి సూచించారు. మండలంలో 85 మంది సిబ్బంది, 9 మంది సూపర్వైజర్ల ఆధ్వర్యంలో కుటుంబాలకు గుర్తింపు సర్వే కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మహబూబ్ అలీ, ఉపాధ్యాయులు లింగన్న తదితరులు పాల్గొన్నారు.



డిచ్‌పల్లి: ఇంటి డోర్‌కు స్టిక్కర్ అతికిస్తున్న అధికారి



ఆర్మూర్‌లో...

డిచ్‌పల్లి : 'రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన కుల గణన" డిచ్ పల్లి సుద్దపల్లి, నడ్పల్లి ఇందల్ వా యి మండలాల పరిధిలోని ఆయా గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన లో బాగంగా ప్రతి ఇళ్లకు స్టిక్కరింగ్ కార్యక్రమం బుధవారం చేపట్టారు. గురువారం మిగిలిన ఇళ్లకు స్టిక్కరింగ్ చేపట్టనున్నట్లు అదికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో డిచ్ పల్లి ప్రత్యేక అధికారి యోహాన్ (డిస్టిక్ లేబర్ ఆఫీసర్), ఎంపీడీఓ రవీందర్, లక్ష్మారెడ్డి, ఎంపీఓలు శ్రీనివాస్ గౌడ్, రాజ్ కాంత్ రావు,పంచాయతీ కార్యదర్శులు కవిత, బాలకృష్ణ,కారోబార్లు సురేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

బోధన్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే బుధవారం ప్రారంభమైంది. ఇంటింటి సర్వేను బుధవారం బోధన్ ఎంపీడీవో బాలగంగాధర్, పెంటాఖుర్దు గ్రామంలో పరిశీలించారు. ఎన్యూమరేటర్లుగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి సర్వేకు సంబంధించిన స్టిక్కర్లను అతికిస్తున్నారు. అధికారులు సూచించిన ప్రకారం ప్రతి కుటుంబానికి సర్వే స్టిక్కర్లను అతి కించిన అనంతరం సర్వే వివరాలను పొందుపరచను న్నారు. ఈ ప్రక్రియను ఎంపీడీవో బాలగంగాధర్, ఎంపీఓ మధుకర్ పరిశీలించారు. వారివెంట ఎన్యూమరేటర్ మనీషాఉన్నారు.

మోపాల్ : సమగ్ర కుటుంబ సర్వే పగడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో రాములు నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. గ్రామస్తులంతా ఎన్యూమరేటర్లు అడిగిన వివరాలను ఇచ్చి సమగ్ర ఇంటింటి సర్వేకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి గోవింద్‌రావు, మండల అభివృద్ధి అధికారి రాములు, పంచాయతీ కార్యదర్శి మధు సుదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : మున్సిపల్ పరిధిలోని 36 వార్డులలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే బుధవారం ప్రారంభమైంది. ఈ సర్వేను మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాజులు పరిశీలించారు. అధికారులు సిబ్బంది సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు. ప్రజలు సర్వేకు వచ్చిన సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సర్వేలో సామాజిక, విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ, కుల, తదితర వివరాలను అధికారులు సేకరిస్తారని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ సూపర్‌వైజర్‌లు ఎన్యుమరేటర్లు సర్వేను చేయాలన్నారు. మున్సిపల్ పరిధిలో 20వేలకు పైగా ఇండ్లు ఉన్నాయని తెలిపారు. సర్వే కోసం 14 మంది సూపర్‌వైజర్‌లు, 140 మంది ఎన్యుమరేటర్లను నియమించామని, ఈ సర్వే ప్రక్రియ ఈ నెల చివరి వరకు జరగనుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్ బాల్ పోటీలకు తొర్లికొండ విద్యార్థులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

రాష్ట్ర స్కూల్ గర్ల్స్ అండర్-19 స్టాప్ బాల్ పోటీలకు తొర్లికొండ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్టు ఇన్చార్జి ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 1న ఆర్మూర్, సుద్దపల్లిలో జరిగిన ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-19 సాఫ్ట్ బాల్ ఎంపికలో పత్రి అఖిల్, జక్కం శ్రావ్య పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచారు. ఈనెల 8 నుంచి 10 వరకు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో జరిగే రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులని అభినందించారు.

ఉచిత కంటి వైద్య పరీక్షలు

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రంలోని ఓల్డ్ పోతంగల్‌లో డాక్టర్ కె.వి రెడ్డి మెమోరియల్ లైన్స్ క్లబ్ అఫ్ బోధన్, కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మోతి బిందు వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. 64 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 21 మందికి మోతి బిందు ఉన్నట్లు గుర్తించారు. వారిని బోధన్ ఆస్పత్రికి పంపినట్టు కంటి వైద్యులు సతీష్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, మాజీ ఎంపీపీ గంధపు పవన్ కుమార్, చెర్రీ, హన్మాండ్లు, నగేష్, విఠల్, మోహన్ రావు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

గాలికుంటు టీకాలు వేయించాలి

నవతెలంగాణ-పోతంగల్

పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని ఏఎంసీ చైర్మన్ హన్మంతు తెలిపారు. బుధవారం మండలంలోని సుంకిని గ్రామంలో పశువులకు గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పశువైద్యులు సురేశ్‌కుమార్ మాట్లాడుతూ.. రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలన్నారు. గ్రామంలోని పశువులకు పశువైద్య సిబ్బంది టీకాలు వేశారు. కార్యక్రమంలో సుధీర్‌గౌడ్, నగేష్, సాయిలు, పాల్గొన్నారు.

9 నుంచి సమగ్ర సర్వే ప్రారంభం

నవతెలంగాణ-ఎడపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే ఈ నెల 9నుంచి ప్రారంభం అవుతుందని ఎంపీడీవో శంకర్‌నాయక్ తెలిపారు. బుధవారం నుంచి గ్రామాల వారిగా వేసిన డ్యూటీలలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు ఇంటి యజమాని ఇళ్లలోకి మొదటి రోజున స్టిక్కర్లను అతికించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రాథమిక పాఠశాలల్లో ఒంటిపూట బడులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉదయం 9 నుంచి 1గంట వరకు తరగతులు నిర్వహించి, మధ్యాహ్న భోజనం తర్వాత ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు, సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొననున్నారు.

నగరంలో మున్సిపల్ కమిషనర్ పర్యటన

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ నగరంలో పలు ప్రాంతాలను బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా నగరంలో ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. రేడియో స్టేషన్ ప్రాంతంలోని న్యాల్‌కల్ రోడ్డులో సర్వే చేస్తున్న సిబ్బంది వద్దకు వెళ్లి, నిర్దేశిత ప్రొఫార్మ ప్రకారం వివరాల సేకరణ, నమోదు తీరుపై ఆరా తీసి సిబ్బంది సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల శ్రేయస్సే లక్ష్యం

• టీఎన్జీవోస్ అధ్యక్షుడు నాశెట్టి సుమన్



సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఉద్యోగుల శ్రేయస్సే తమ లక్ష్యమని టీఎన్జీవోస్ జిల్లా నూతన అధ్యక్షుడు నాశెట్టి సుమన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్(టీఎన్జీవోస్) భవన్‌లో సుమన్, సహాధ్యక్షుడు పెద్దోళ్ల నాగరాజు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో తనకు ఈ అవకాశం కల్పించిన పెద్దలకు రుణపడి ఉంటానని తెలియజేశారు. అలాగే వివాదాలకు తావులేకుండా టీఎన్జీవోస్‌ను ముందుకు తీసుకెళ్తానన్నారు. టీఎన్జీవోస్ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, సీనియర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. టిఎన్‌ఓఎస్ ఉద్యోగులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సుమన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా టిఎన్జీవోఎస్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ నిధుల ప్రొసీడింగ్ కాపీ అందజేత

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఎంపీ నిధుల ప్రొసీడింగ్ కాపీని స్థానిక ప్రధానోపాధ్యాయుడు లింగన్నకు అందజేసినట్టు బిజెపి నాయకులు కన్నెపెల్లి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. ఎంపీ ధర్మపురి అరవింద్ రూ.4లక్షల 90వేలు కేటాయించడం సంతోషదాయకమన్నారు. భవిష్యత్తులోనూ సహాయ సహకారాలు కొనసాగుతాయని ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. ఈ సందర్భంగా హై స్కూల్ అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు ఎంపీ అరవింద్, జిల్లా అధ్యక్షులు దినేష్, మండల అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్‌లకు బిజెపి శాఖ తరపు నుంచి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కన్నెపల్లి ప్రసాద్, కార్తీక్, యోగేష్, వినయ్, సంతోష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

జాయతీస్థాయి తైక్వాండో పోటీలకు సాయి ప్రసన్న ఎంపిక

• అభినందించి ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఇందూర్ బిడ్డ సాయి ప్రసన్న ఎంపిక కావడంపై అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అభినందించారు. జిల్లాలోని బోర్గం జడ్పిహెచ్ఎస్ స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న సాయి ప్రసన్న ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి తైక్వాండలో ఘనవిజయం సాధించింది. అక్టోబర్ 26,27న వికారాబాద్‌లో రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో బాలికల విభాగం అండర్ 29 వెయిట్ కేటగిరిలో గోల్డ్ మెడల్ గెలుపొందింది. ఈనెల 7 నుంచి 12 వరకు మధ్యప్రదేశ్ విదిశలో జరగబోయే ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారిణి సాయి ప్రసన్న జాతీయ స్థాయిలో కూడా మెడల్ సాధించాలని తెలంగాణకు, జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కోచ్ మనోజ్ కుమార్‌ను అభినందించారు. సాయి ప్రసన్న తండ్రి గంగాధర్ పాల్గొన్నారు.



సాయి ప్రసన్నని అభినంధిస్తున్న ఎమ్మెల్యే

ఇసుకాసురులపై చర్యలు తప్పవు : తహసీల్దార్

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని సుంకిని గ్రామానికి చెందిన ట్రాక్టర్లతో మంగళవారం రాత్రి ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా పట్టుకున్నట్టు తహసీల్దార్ జె.మల్లయ్య, తెలిపారు. బుధవారం సుంకిని గ్రామమునకు చెందిన అక్రమముగా ఇసుక తరలిస్తున్న 3 ట్రాక్టర్లు పట్టుకున్నట్టు తెలిపారు. ఈ ట్రాక్టర్లను తదుపరి చర్యలు తీసుకునే వరకు కోటగిరి పోలీస్ స్టేషన్‌లో ఉంచినట్లు తెలిపారు. ట్రాక్టర్లు 2 సుంకిని గ్రామమునకు చెందిన రంజిత్ పటేల్‌కు చెందినవికాగా, మరొకటి లచ్చావోని శివలింగారావుకు చెందినవిగా గుర్తించినట్టు తెలిపారు. అక్రమముగా ఇసుక రవాణా చేయు వారిపై వారి వాహనములు సీజ్ చేసి రవాణా మరియు మైనింగ్ అధికారులకు తగిన చర్యల తీసుకునేందుకు సమాచారం ఇచ్చినట్టు తెలిపారు. తరచూ వాహనములు అక్రమముగా ఇసుక రవాణా చేస్తూ పట్టుబడినట్లు అయితే, వాహనములు ప్రభుత్వము స్వాదీనము చేసుకుంటుందని హెచ్చరించారు. అంతే కాకుండా వారిపై క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపిస్తామన్నారు. ఇండ్లు కట్టుకునేందుకు ఇసుక అవసరం ఉంటే కార్యాలయంలో సంప్రదించి డీడీ చెల్లిస్తే అధికారికంగా అనుమతులు ఇస్తామని ప్రజలకు తెలిపారు. ట్రాక్టర్ వాళ్లకు వేలకు, వేలు చెల్లించకుండా తక్కువ ధరలో ఇసుకను పొందవచ్చునని ప్రజలకు తెలియజేశారు.



ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న అధికారులు

సీడ్ కం ఫెర్టి డ్రిల్‌తో నీటి ఆదా

• పెర్కిట్‌లో రైతులకు అవగాహన సదస్సు



మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో రైతులకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ ఏరియాలో గల జీకేఆర్ఎస్ కన్వెన్షన్ హాల్‌లో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సీడ్ కమ్ ఫెర్టి డ్రిల్‌తో వరిసాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. సీడ్ కం పెర్టి డ్రిల్ యంత్రంతో పొడి భూమిలో వరి సాగు చేయడం వల్ల సుమారు 15 నుంచి 20శాతం నీటిని ఆదాచేయొచ్చని తెలిపారు. కూలీల కొరతను అధిగమించవచ్చని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ జిల్లా కమ్యూనిటీ ఫెసిలిటేటర్ ఓంకార్ సనూత్న రైతులకు వివరించారు. కార్యక్రమంలో పెర్కిట్ పిఎసిఎస్ చైర్మన్ పెంట భోజరెడ్డి, మాజీ చైర్మన్ నచ్చు చిన్నారెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ క్యాషర్ నచ్చు రాజబాబు, సంఘ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబాల గుర్తింపు సరిగ్గా చేయాలి

• వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సయ్య

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

సమగ్ర ఇంటింటీ కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్లు కుటుంబాల గుర్తింపును సరిగ్గా చేయాలని కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం సందర్భంగా మెటీరియల్‌ను ఎన్యుమరేటర్స్‌లకు లాంచనంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హత కలిగిన ప్రతి కుటుంబాన్ని విధిగా సర్వేలో నమోదు చేయాలని, తద్వారా భవిష్యత్తులో వారికి అన్ని రకాల ప్రభుత్వ పథకాలు అందించడం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ వివరాలను నిబంధనల మేరకు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, ఐకేపీ ఏపీయం కుంట గంగాధర్, ఐసిడిఎస్ మండల పర్యవేక్షకురాలు గంగ హంస, పంచాయతీ కార్యదర్శి శాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సయ్య

8న ట్రస్మా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ట్రస్మా నిజామాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఈనెల 8న ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు ట్రాస్మా జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. వంశీ ఇంటర్నేషనల్‌లో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, ఈసమావేశంలో ప్రవేట్ పాఠశాలల యాజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించనున్నట్టు తెలిపారు. రాష్ట్ర బాధ్యుల సందేశాలు జిల్లా నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర ట్రస్మా గౌరవ అధ్యక్షులు కందల పాపిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్ అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని పాఠశాల యజమాన్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, రాఘవేంద్ర, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

శ్రమ దోపిడీపై పోరాటమే అమరులకు నిజమైన నివాళి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

శ్రమ దోపిడికి వ్యతిరేకంగా పోరాడటమే అమరవీరులకు నిజమైన నివాళి అని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు (ఐఎఫ్టియు) దాసు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈసందరంగా దాసు మాట్లాడుతూ.. రెక్కలు తప్ప ఆస్తులు లేని శ్రమ జీవుల కోసం పోరాడి అమరత్వం పొందిన నాయకుల త్యాగాలను స్మరించుకుంటూ, శ్రమ దోపిడీ లేని వ్యవస్థకై పోరాడుతామని ప్రతిజ్ఞ భూనుదామని ఆయన తెలిపారు. 8న ఆర్మూర్‌లో జరిగే అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని కార్మికులకు ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయన్నారు. జీవిత భద్రతపై, సమాన పనికి సమాన వేతనంకోసం ఐఎఫ్‌టియు పోరాడుతోందని తెలిపారు. సమావేశంలో జక్రాన్‌పల్లి మండల అధ్యక్షులు సూపర్ గంగాధర్, నాయకులు రాజన్న, శేఖర్, సాయిలు, సర్పప్ లక్ష్మి, రాజగంగు, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డులకు నామినేషన్ల ఆహ్వానం

• కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజాస్వామ్యంలో ఓటు విలువ, ఓటు హక్కు వినియోగించుకోవడంపై 2024 సంవత్సరంలో ఓటర్లకు అవగాహన పెంపొందించి చైతన్య పరచడానికి కృషి చేసిన ఉత్తమ ప్రచారానికి సంబంధించి, భారత ఎన్నికల సంఘం మీడియా అవార్డులను ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఉధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డులు నాలుగు విభాగాల్లో ఉన్నాయని, ప్రింట్ మీడియా, టెలివిజన్, రేడియో, ఆన్‌లైన్ సోషల్ మీడియాకు ఒక్కొక్కటి చొప్పున ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. ఓటరు హక్కులపై అవగాహన పెంపొందించడం, ఎలక్షన్ టెక్నాలజీ అంశాలను ప్రచారం చేయడం వంటి అంశాల్లో ప్రాముఖ్యతను చూపిన మీడియా సంస్థలను గుర్తించడం ఈ అవార్డుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ అవార్డులను జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, 2025 జనవరి 25వ తేదీన అందజేస్తారని పేర్కొన్నారు. ప్రచార నాణ్యత, ఖచ్చితత్వం, ప్రజా పరిజ్ఞానం, ఓటర్లకు సరైన సమాచారాన్ని అందించడం, ప్రత్యేక కథనాలు, చర్చలు వంటి అంశాల ఆధారంగా ఈ అవార్డులను నిర్ణయిస్తారని, ప్రతి విభాగంలో పాల్గొనే సంస్థలు తమ ప్రచారం యొక్క సారాంశం, ప్రచురణ లేదా ప్రసారం యొక్క వార్త ఇతర సంబంధిత ప్రచార కార్యకలాపాలతో సహా నిజ ప్రతులను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 10 లోగా తమ సిఫార్సును రాజేష్ కుమార్ సింగ్, అండర్ సెక్రటరీ (కమ్యూనికేషన్), ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, నిర్వచన్ సదన్, అశోక రోడ్, న్యూ ఢిల్లీ...110001 చిరునామాకు పంపాలని సూచించారు. ఈ-మెయిల్ ద్వారా %ఎవఒఖు-ఒఐజఅంఅశీఅఏవఏఱ.ప్రశీజ.ఱఅ% కు పంపవచ్చని, హిందీ లేదా ఇంగ్లీష్ కాకుండా ఇతర భాషలలో ఉన్నట్లైతే ఆంగ్ల అనువాదాన్ని కూడా జతపరచాలని కలెక్టర్ తెలిపారు.

ప్రతి విభాగంలో ఉన్నత ప్రమాణాలు, ప్రసార సమయం, సామర్థ్యం, ప్రజలపై చూపిన ప్రభావం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటారని తెలిపారు. ప్రింట్ మీడియా ప్రచురించిన వ్యాసాల సంఖ్య, ఆర్టికల్స్ ప్రచురించిన ప్రింట్ ఏరియా స్క్వేర్ సెంటీమీటర్లు, పాఠకులలో అవగాహన కల్పించేందుకు చేసిన కార్యక్రమాల సమాచారాన్ని పిడిఎఫ్ సాఫ్ట్ కాపీ, వెబ్ అడ్రస్ లింక్, ఫుల్ సైజ్ ఫోటో కాపీ, న్యూస్ పేపర్ ప్రింట్ కాపీ, ఆర్టికల్స్ సమర్పించాలని తెలిపారు.

టెలివిజన్, రేడియో ఎంట్రిలకు ప్రసారమైన కార్యక్రమం యొక్క వ్యవధి, ఫ్రీక్వెన్సీ, మొత్తం ప్రసార సమయం వివరాలను సిడి, డివిడి, లేదా పెన్ డ్రైవ్ ద్వారా సమర్పించాలని పేర్కొపారు. ఆన్‌లైన్, సోషల్ మీడియా పోస్టులు, బ్లాగ్‌లు, ట్వీట్‌లు, లేదా ఇతర సోషల్ మీడియా ప్రచారాల సమీక్షను, వాటి ప్రభావం వివరాలతో పిడిఎఫ్ సాఫ్ట్ కాపీ/వెబ్ అడ్రస్ లింక్, ఆన్లైన్ యాక్టివిటీ వివరాలు సమర్పించాలని సూచించారు. 2024 సంవత్సరం లోనే ప్రసారం, ప్రచురణ లేదా ఆన్‌లైన్‌లో పోస్టు చేయబడాలని, ఇతర భాషలలో సమర్పించినట్లైతే ఆంగ్ల అనువాదం తప్పనిసరి అని తెలిపారు.

ప్రతి ఎంట్రీ కి సంస్థ పేరు, చిరునామా, టెలిఫోన్, ఫ్యాక్స్ నంబర్లు, ఈ-మెయిల్, తదితర పూర్తి వివరాలతో 10 డిసెంబర్ 2024 లోగా పంపాలని పేర్కొన్నారు. ప్రతి ఎంట్రీని ప్రచారం నాణ్యత, సరికొత్త ప్రచార పద్ధతులు, ప్రజలపై సాధించిన ప్రభావం వంటి అంశాల ఆధారంగా ఆమోదిస్తారని కలెక్టర్ తెలిపారు.